ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

బుధవారం 07, మే 2025 16 పేజీలు


**నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన 14 మంది ఎస్సీ ఎదుట లొంగుబాటు**

2వ పేజీలో...

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

- జూన్ 1 నుంచి మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం
- నవదంపతులకు పొంగులేటి వారి నూతన వస్త్రాలు..
- స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి..
- లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలి
- కూసుమంచిలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..
- హర్షం వ్యక్తం చేసిన నియోజకవర్గ నేతలు




2వ పేజీలో...
















# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

**కూసుమంచి, మే 6 (ప్రభాతవార్త) :**

తనని ఆదరించి అత్యధిక భారీ మెజారిటీతో గెలపించి మంత్రిని చేసిన పాలేరు ప్రజల రుణం తీర్చుకోవటానికి రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు నియోజకవర్గ ప్రజలకు వరాల జల్లు కురిపించారు. ప్రజలందరికి ఆర్థిక చేయూతను అందించేందుకు మంత్రి మరో ముందడుగు వేశారు. పార్టీ నాయకుల కోరిక మేరకు పాలేరు నియోజకవర్గంలో ప్రజలందరికి ఆర్థికసాయం అందజేయనున్నారు. జూన్ 1 నుంచి నియోజకవర్గంలో మృతి చెందిన ప్రతి కుటుంబానికి అండగా పొంగులేటి ఆర్థిక సహాయం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఆయన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ప్రకటించారు. పేద ప్రజలు చనిపోతే వారి దహన సంస్కారాలకు కనీసం డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించిన పొంగులేటి ఇకపై మృతుల కుటుంబాలకు భరోసా కల్పించాలని భావించారు. అలాగే పాలేరు నియోజకవర్గంలో ఎవరు వివాహం చేసుకున్నా ఆ నవదంపతులకు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుటుంబం నుంచి నూతన వస్త్రాలను అందిస్తామని మంత్రి ప్రకటించారు. పార్టీలకు అతీతంగా నవదంపతులకు నూతన వస్త్రాలను అందిస్తామని తెలిపారు. హర్షం వ్యక్తం చేస్తున్న పార్టీ శ్రేణులు..మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీసుకున్న నిర్ణయం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వ్యక్తి మరణించి పుట్టెడు దుఃఖంలో ఉండే కుటుంబానికి పొంగులేటి అండగా ఉంటాను అని ముందుకు రావటం నిజంగా పేద ప్రజలు అదృష్టం అని పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండండిమంత్రి జూన్ నెలలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయని ఈ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సర్వం సిద్ధంగా ఉండాలని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పార్టీ శ్రేణులకు సూచించారు. గ్రామాలలో వర్గ పోరు లేకుండా అందరూ ఐక్యంగా ఉండి స్థానిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా పనిచేయాలని, ఎవరు తప్పు చేసినా నాకు తెలుస్తుందని, తెలిసి తప్పు చేస్తే ఏ ఒక్కరిని వదిలేది లేదని స్పష్టం చేశారు. వర్గాలు ఉంటే, సమస్య ఉంటే నాలుగు గోడల మధ్య తేల్చుకోవాలని, ఏ నాయకుడు కూడా రోడ్డెక్కి గొడవపడితే సహించేది లేదన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళండి..తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 16 నెలల అయ్యిందని, ఈ కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టి, ప్రజలకు అందిస్తుందని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువయ్యే విధంగా పార్టీ శ్రేణులు చొరవ తీసుకోవాలని, ప్రభుత్వ పథకాల గురించి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని, రాబోయే రోజుల్లో మరిన్ని ప్రభుత్వ పథకాలను అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, నాయకులు కార్యకర్తలు కూడా ప్రజలకు భరోసా ఇవ్వాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ పథకాలు అందుతున్నప్పటికీ ప్రచారంలో వెనకంజలో ఉన్నామని, సోషల్ మీడియా చాలా వీక్ ఉందని, నాయకులు, కార్యకర్తలు సోషల్ మీడియా ద్వారా ప్రజలకు ప్రభుత్వ పథకాలను గురించి తెలియజేయాలని సూచించారు.

# నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన 14 మంది ఎస్పీ ఎదుట లొంగుబాటు

**- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**

**కొత్తగూడెం క్రైం, మే 6 - ప్రభాతవార్త:**

నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన 14మంది సభ్యులు జిల్లా ఎస్పీ ఎదుట లొంగిపోవడం జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు, 81 బెటాలియన్, 141 బెటాలియన్ సీఆర్పీఎఫ్ అధికారులు ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం నిర్వహిన్న కార్యక్రమాలు, ఆపరేసన్ చేయూత కార్యక్రమం ద్వారా లొంగిపోయిన మావోయిస్టు సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ పోలీస్ శాఖ కల్పిస్తున్న సౌకర్యాల గురించి తెలుసుకొని నక్సలిజాన్ని విడిచిపెట్టి ఇకపై తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని నిర్ణయించుకొని వివిద క్యాడర్లలో పనిచేస్తున్న 14 మంది మావోయిస్టు సభ్యులు లొంగిపోయారు. వీరిలో ఇద్దరు ఏసీఎంలు, పార్టీ మెంబర్లు 4 మంది, మిలీషియా మెంబర్లు 3, కేఏంఎస్ మెంబర్లు 1, వీసీఎంఎలు 4వీరిలో ముగ్గురు మహిళా సభ్యులు ఉన్నారు.




ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం, పోలీస్‌శాఖ లొంగిపోయిన మావోయిస్టు సభ్యులకు అందిస్తున్న పునరావాస సౌకర్యాలకు ఆకర్షితులై వివిధ క్యాడర్లలో ఉన్న వారు తమ ఆయుధాలను విడిచిపెట్టి పోలీసుల ఎదుట లొంగిపోవడం జరుగుతుంది. లొంగిపోయిన అనంతరం వారికి చెందాల్సిన ప్రతిఫలాలను కూడా తక్షణమే అందేలా తెలంగాణ పభ్రుత్వం తరపున పోలీస్‌శాఖ కషి చేస్తున్న వియాన్ని గ్రహించి ఇక్కడ లొంగిపోవడం జరుగుతుందన్నారు., తెలంగాణ ప్రభుత్వం అందించే సౌకర్యాలను పొందుతూ తమ కుటుంబ సభ్యులతో కలిసి లొంగిపోయిన వారు పశ్రాంత జీవనాన్ని గడుపుతున్నారు. ఈ సంవత్సరం జనవరి 2025 నుంచి ఇప్పటి వరకు నిషేదిత మావోయిస్టు పార్టీలో వివిధ క్యాడర్లలో పనిచేసిన 227 మంది మావోయిస్టు సభ్యులు వివిధ హోదాల్లో కొత్తగూడెం పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగింది.

గత కొంత కాలంగా నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీ ఆదివాసీ ప్రజలలో ఆదరణ, నమ్మకం కోల్పోయి కాలం చెల్లిన సిద్దాంతాలతో పాటుగా, ఏజెన్సీ ప్రాంత అబివృద్ధిని అడ్డుకుంటూ, ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి చెందితే తమకు మనుగడ ఉండదని భావించి అమాయకపు ఆదివాసీ ప్రజలు జీవనం సాగించడానికి నిత్యం సంచరించే ప్రదేశాల్లో మందుపాతరలను అమర్చుతూ వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. మావోయిస్టు పార్టీ నాయకుల దుశ్చర్యలతో ఆదివాసీ ప్రజలు భయభ్రాంతులకు గురవుతూ చాలా ఇబ్బందులు పడుతున్నారు. కొంత మంది అమాయక ఆదివాసీలను పోలీసు ఇన్ఫార్మర్ల పేరుతో చంపడం, హింసించడం జరుగుతుంది. మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న సభ్యులు స్వచ్ఛందంగా పోలీసుల ఎదుట లొంగిపోయి వారి కుటుంబ సభ్యులతో ప్రశాంత జీవితం గడపాలని కొత్తగూడెం పోలీస్ తరపున విజ్ఞప్తి చేశారు. లొంగిపోవాలనుకునే మావోయిస్టు సభ్యులు తమ సమీపంలోని పోలీస్ స్టేషన్లలో, జిల్లా ఉన్నతాధికారుల వద్ద కానీ సంప్రదించవచ్చని విజ్ఞప్తి చేశారు. లొంగిపోయిన మావోయిస్టు సభ్యులకు పునరావాసం, జీవనోపాధి కల్పించడం కోసం తెలంగాణ ప్రభుత్వం తరపున అందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను అందించడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లప్పుడు కృషి చేస్తుందని అన్నారు.

**- లొంగిపోయిన వారి వివరాలు...**

మహారాష్ట్ర బీజాపూర్ రాష్ట్రానికి చెందిన సోడి బుద్రా అలియాస్ దులా, వాజేడు వెంకటాపురం ఏరియా కమిటీకి చెందిన కమల ఇడిమే అలియాస్ రాధిక, బీజాపూర్ జిల్లాకు చెందిన పదం నాందే, బీజాపూర్ జిల్లాకు చెందిన మడివి జోగా, బీజాపూర్ మంగల్‌తూర్ గ్రామానికి చెందిన కుంజం కోసా, గంగ్లూర్ పీఎస్ దుదితుమినార్ గ్రామానికి చెందిన లీకం సుక్రాం, బీజాపూర్ జిల్లా పెద్దచండా గ్రామానికి చెందిన పోడియం హిడమ, అదే గ్రామానికి చెందిన మడివి మంగ, కడితి నందే, కుర్సం సమ్మయ్య, భీమవరం గ్రామానికి చెందిన మడివి కోమ, రాంపురం గ్రామానికి చెందిన నుపో లక్మా, కస్తూరిపాడు గ్రామానికి చెందిన పోడియం జోగా, భీమవరం గ్రామానికి చెందిన మడివి సహదేవ్‌లు ఉన్నారు.

# కార్బైడ్ రహిత మామిడి పండ్లను కొనుగోలు చేయాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**రోటరీ నగర్ లోని సహజ సిద్ధమైన మామిడి పండ్ల మార్కెట్ ను ప్రజలు వినియోగించుకోవాలి**

**రోటరీనగర్ మామిడి పండ్ల మార్కెట్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, మే 06, ప్రభాతవార్త**

వేసవికాలం వచ్చిందంటే పండ్లలో పలువురు మామిడికాయల వైపు చూస్తారు. రోటరీ నగర్ లోని కార్బోరహిత మామిడి పండ్ల మార్కెట్ ను వినియోగదారులు, రైతులు ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, రోటరీనగర్ లో ఏర్పాటు చేసిన కార్బైడ్ రహిత మామిడి పండ్ల మార్కెట్ ను సందర్శించారు. స్టాల్ లో ఉంచిన పలు రకాల జాతుల మామిడి పండ్లను పరిశీలించారు. స్టాల్ నిర్వాహకులు రైతులతో కలెక్టర్ ముచ్చటించారు. బయట మార్కెట్ లో పక్వానికి రాకముందే కార్బైట్ వేసి మగ్గబెట్టి, రసాయనాలలో కాయలు పండించి విక్రయిస్తున్నారని, ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని ఇక్కడ కార్బైడ్ రహిత పండ్లు అమ్ముకునే



మార్కెట్ సౌకర్యం కల్పించినందుకు రైతులు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. సహజ సిద్ధంగా మాగిన మామిడి పండ్లు తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదని, ప్రస్తుత కాలంలో రసాయనాలు, మందులు, కార్బైడ్ వాడకంతో అనేక రకాల వ్యాధులు అల్సర్, క్యాన్సర్ కాలేయ, మూత్రపిండ వ్యాధులు గురైవుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రజల ఆరోగ్య రక్షణ కోసం మామిడి పండ్లను సహజ పద్ధతిలో మాగించిన పండ్లను విక్రయించాలని నిర్ణయించడం జరిగిందని అన్నారు. మామిడి రైతు బజార్ లో రైతులు అందరికీ ఆరోగ్యాన్ని ఇచ్చే కార్బైడ్ రహిత మామిడి పండ్లను విక్రయించడానికి బంగినపల్లి, హిమాయత్, చిన్న రసాలు, పంచదార రసాలు, ముంత మామిడి రకాలు, పచ్చడి కాయలు కూడా అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ వివరించారు. ఖమ్మం నగరం రోటరీ నగర్ లోని వీధి వ్యాపారుల ప్రాంగణంలో 30 పైగా స్టాళ్లతో మామిడి పండ్ల మార్కెట్ ను నూతనంగా ఏర్పాటు చేశామని, స్టాల్ లలో రైతులు పండ్ల అమ్మకం చేపట్టారని, రైతులు ఎక్కువ సంఖ్యలో విచ్చేసి మొత్తం స్టాల్ లు నిండుగా పండ్ల వ్యాపారం జరిగేలా చూస్తున్నామని తెలిపారు. ఖమ్మం పరిసర మండలాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి మామిడి రైతులు ఇక్కడికి విచ్చేసి పండ్లు విక్రయించుకుంటారని కలెక్టర్ తెలిపారు. రైతులకు, వినియోగదారులకు ఉపయోగపడే విధంగా మార్కెట్ అందుబాటులోకి వచ్చిందని, దళారులు లేకపోవడంతో రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని, వినియోగదారులకు సహజ సిద్ధంగా పండించిన కార్బైడ్ రహిత మామిడి పండ్లు అందేలా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు.మామిడి పండ్ల మార్కెట్ మాత్రమే కాకుండా మామిడి సీజన్ ముగిసిన తర్వాత వివిధ సీజన్లలో వచ్చే ప్రత్యేకమైన పండ్లు జామ, సీతాఫలం, బొప్పాయి వంటివి రైతులు నేరుగా వచ్చి ఇక్కడ విక్రయించేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి ఎం.వి. మధుసూదన్, హార్టికల్చర్ అధికారిణి అనితశ్రీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కర్రెగుట్టపై ఎన్‌కౌంటర్... మహిళా నక్సలైట్ మృతి

**చర్ల, ప్రభాతవార్త :**

ఛత్తీస్‌ఘడ్, ఒడిస్సా, తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన కర్రెగుట్టలో గత 14 రోజులుగా జరుగుతున్న డీఆర్‌జీ, సీఆర్‌పీఎఫ్, కోబ్రా, ఎస్టీఎఫ్ భద్రతా బలగాలు మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా ముమ్మర గాలింపు చర్యలు చేపట్టగా సోమవారం జరిగిన ఎదురుకాల్పుల్లో ఒక మహిళా మావోయిస్టు మృతిచెందింది. ఘటన స్థలం నుంచి 303 రైఫిల్ ఆయుధాలు, ఇతర పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. జరిగిన ఘటనను బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ ధృవీకరించారు.

# అక్రమంగా తరలిస్తున్న లారీ రేషన్ బియ్యం పట్టివేత

- కొత్తగూడెం వన్ టౌన్ పోలీసుల తనిఖీలు
- 687 బస్తాలలో 343 క్వింటాల పి.డి.ఎస్ బియ్యం స్వాధీనం..
- వీటి విలువ రు.12,36,600.. అదుపులో నలుగురు వ్యక్తులు..మరో నలుగురు పరారీ..
- వివరాలు వెల్లడించిన కొత్తగూడెం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎం కరుణాకర్..

**కొత్తగూడెం క్రైం, మే 6 - ప్రభాతవార్త:**

పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ నుంచి ఛత్తీస్గఢ్ రాష్ట్రానికి వెళ్తున్న లోడ్ రేషన్ బియ్యం లారీని వాహన తనిఖీల్లో గుర్తించి అదుపులోకి తీసుకొని స్వాధీనం చేసుకున్న సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎం. కరుణాకర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సాధారణ వాహన తనిఖీల్లో భాగంగా కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్.ఐ.సి కార్యాలయ ప్రాంతంలో వన్ టౌన్ ఎస్సై జి.విజయ కుమారి తన సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో సి.జి 04 పి.ఎక్స్ 0717 (సీజీ04 పీఎక్స్ 0717) నెంబర్ గల ఓ కంపెనీకి చెందిన లారీ అనుమాన స్పందనంగా రోడ్డు పై వెళుతూ కనిపించింది. ఇది గమనించిన ఎస్సై ఆ లారీని ఆపివేసి అదుపులోకి తీసుకొని విచారించారు.ఆ లారీలో నలుగురు వ్యక్తులతో పాటు 687 బస్తాలలో సుమారు 343 క్వింటాల పి.డి.ఎస్ రైస్ అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. అక్రమంగా తరలిస్తున్న పి.డి.ఎస్ బియ్యం లారీతో పాటు నలుగురు నిందితులను వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ పి.డి.ఎస్ బియ్యాన్ని పొరుగు తెలుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రజా పంపిణీ వ్యవస్థకు చెందిన పి.డి.ఎస్ బియ్యాన్ని ప్రజల వద్ద నుంచి కే.జీ రు.12 చొప్పున కొనుగోలు చేసి చత్తీస్గడ్ కామా ఇతర రాష్ట్రాలకు ఒక కే.జీకి రూ.20 చొప్పున అమ్ముకునేందుకు వెళ్తున్నట్లు బహిర్గతమైందని సీ.ఐ తెలిపారు. పట్టుబడిన బియ్యం విలువ సుమారు రు.12,36,600 లక్షలు ఉంటుందని వివరాలు వెల్లడించారు.నిందితులు నలుగురిపై కేసు నమోదు చేసి, పరారైన మరో నలుగురి కోసం దర్యాప్తు వేగంగా చేస్తున్నట్లు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ తెలిపారు.




**- అదుపులో తీసుకొని కేసు నమోదు చేసిన వారిలో...**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు జిల్లా చింతలపూడి మండలంలోని ఫాతిమాపురం క్రాస్‌రోడ్‌కు చెందిన వెంకట కృష్ణ అలియాస్ కిట్టు, అదే జిల్లా నర్సన్నపాలెం గ్రామానికి చెందిన చల్లగుల్ల రాంమోహన్ అలియాస్ రాంబాబు, చత్తీస్‌గఢ్ రాష్ట్రం గరియాబాద్ జిల్లా రాజిమ్ మండలం జెంగ్రా గ్రామానికి చెందిన భువనేశ్వర్ సాహు, అదే రాష్ట్రం కాప్సి దిహార్ గ్రామానికి చెందిన చిత్రంజన్ తారక్‌లను పట్టుకున్నారు.

**- పరారీలో ఉన్నవారిలో...**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్‌టీఆర్ కృష్ణ జిల్లా తిరువూరు మండలానికి చెందిన చిట్టెల రామకనకా చారీ, డ్రైవర్ నాగరాజు, లారీ యజమాని పరంప్రీత్ సింగ్ దంజల్, కృతిక గోస్వామీలు ఉన్నారు. మొత్తం ఎనిమిది మందిపై కొత్తగూడెం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యాయి. చాకచక్యంగా వ్యవహరించి లోడు బియ్యం లారీని పట్టుకున్నందుకు వన్‌టౌన్ పోలీస్ సిబ్బందిని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, జిల్లా ఎస్పీ రోహిత్‌రాజులు ప్రత్యేకంగా అభినందించారు.

# అర్హులకే ఇందిరమ్మ ఇల్లు మంజూరు

- లబ్ధిదారులు ఎటువంటి అపోహలకు గురికావొద్దు
- తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో సునీల్ కుమార్

**పినపాక ప్రభాత వార్త, మే 6 :**

అర్హులకే ఇందిరమ్మ ఇల్లులు మంజూరు అవుతాయని ప్రజలు ఎటువంటి అపోహలకు గురికావద్దని తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో సునీల్ కుమార్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గొట్టెల గ్రామం వద్ద నేడు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించనున్న ఇందిరమ్మ ఇంటి పనులను ఎంపీఓ వెంకటేశ్వరరావుతో కలిసి వారు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు మండల పరిధిలోని 23 గ్రామపంచాయతీలలో పూర్తిస్థాయి అర్హులకు కేటాయించబడ్డాయని తెలిపారు.మిగిలిన వారికి సైతం తదుపరి అందిస్తామని తెలియజేశారు.



కార్యక్రమంలో ఆర్ఐ రమేష్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంది సుబ్బారెడ్డి,కోర్స బాలకృష్ణ,కాంగ్రెస్ నాయకులు కొండేరు సంపత్, ఆరె నవీన్,సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో గిరిజనేతరులకే ప్రభుత్వ పథకాలు వర్తింపు

-గిరిజనులను చిన్నచూపు చూస్తున్న ఎమ్మెల్యే, మంత్రులు... జీఎస్‌పీ

**చర్ల, ప్రభాతవార్త :**

ఏజెన్సీ ఏరియాలో గిరిజనులు తీవ్రంగా నష్టపోతున్నారని, ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల జాబితాలలో గిరిజనేతరులే కనిపిస్తున్నారని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ అసహనం వ్యక్తం చేశారు. మంగళవారం నాడు చర్ల మండల కేంద్రంలో జీఎస్ పి వర్కింగ్ ప్రెసిడెంట్ పూణెం వరప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ రాజ్యం రావాలి ఇందిరమ్మ కలలు సహకారం కావాలి అని పదేపదే చెపుతూ.. గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హయాంలో పేద ప్రజలుఅర్హులైన వారు ఇందిరమ్మ ఇల్లులు నోచుకోకున్నది ఆదివాసీలేనని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు పథకంలో షెడ్యూల్ ఏరియాలో వలస వ్చన గిరినేతర్లకే ప్రాముఖ్యత ఇచ్చి పేద ఆదివాసీలను విస్మరిస్తున్నారని, ఆదివాసులు ఓట్లతో గెలిన ఆదివాసి ఎమ్మెల్యేలు, మండల అధికారులు, సర్వే బృందం ఏజెన్సీలో ఆదివాసుల జీవన విధానం వారి యొక్క గృహాలు ఏ మేరకు ఉన్నాయో చూసి కూడా అర్హులైన ఆదివాసీలకు ఈ పథకం వర్తింపజేసేలా కృషి చేయడంలో పూర్తిగా విఫలం చెందారని ఆరోపించారు. వెంటనే సర్వే బృందం మరలా రీ సర్వే జరిపి అర్హులకే ఇందిరమ్మ ఇండ్లను మంజూరును చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీరబోయిన నాగరాజు, బీర బోయిన నాగయ్య, బీరబోయిన జగపతి, కనితి జంపన్న, కానిది శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# పట్టాభిరామ్‌కు తప్పిన పెను ప్రమాదం

**కల్లూరు, మే 06, ప్రభాతవార్త:**



కల్లూరు మండల పరిధిలో లింగాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు, డి.పి.ఆర్ ట్రస్ట్ చైర్మన్ దేవరపల్లి పట్టాభిరామ్ ప్రయాణిస్తున్న కారు నల్గొండ జిల్లా చౌటుప్పల్ వద్ద అదుపుతప్పి రోడ్డు డివైడర్ ఢీకొనడంతో కారులోని బెలూన్స్ ఓపెన్ కావడంతో స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ ప్రమాదంలో పట్టాభి రామ్ కారు డ్రైవర్ కు కాళ్లు విరిగిపోగా, అత్యవసర చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షల అనంతరం పట్టాభి రామ్ హాస్పటల్ నుంచి డిశ్చార్జ్ చేయడం జరిగింది. ప్రమాదంలో గాయపడ్డ డ్రైవర్ కు మెరుగైన వైద్యం అందిస్తున్నారు.

# కేదార్‌నాధ్ యాత్రలో పేట వాసి మృతి

**అశ్వారావుపేట రూరల్, మే 6 ప్రభాతవార్త:**



వెంకటేశ్వరరావు ఫైల్ ఫోటో




కేదార్‌నాధ్ యాత్రలో ఉన్న అశ్వారావుపేట వాసి మరణించిన విషాద సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. అశ్వారావుపేటలోని లారీ సెంటర్‌లో వెల్డింగ్‌షాప్ నడిపే గుత్తికొండ వెంకటేశ్వరరావు శివ మాలలో జార్ఖండ్‌లోని కేదర్‌ననాద్ యాత్రకు మిత్రులతో కలిసి వెళ్ళారు. అయితే ఎత్తైన కొండల్లో నడుస్తూ దేవాలయంకి కూతవేటు దూరంలో ఉండగా గుండెనొప్పి రావడంతో చనిపోయినట్లు తోటి స్వాములు తెలిపారు.

# ద్విచక్ర వాహనాలు ఢీ

- ఒకరు మృతి, ఇద్దరికీ గాయాలు

**దమ్మపేట రూరల్, మే 6 ప్రభాతవార్త :**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం పార్కల గండి దగ్గర ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి. పలువురికి గాయాలు సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని అంబులెన్సులో చికిత్స నిమిత్తం దమ్మపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం అశ్వరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# ప్రజలను, సమాజాన్ని తప్పుదోవ పట్టించడం సరికాదు

**-రాష్ట్ర ముఖ్యమంత్రి మాటలు ఆపేక్షనీయం**

**-ఉద్యోగులు తెలంగాణ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి వ్యతిరేకం కాదు**

**-టీపీటీఎఫ్ రాష్ట్ర నాయకత్వం**



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం మీడియాలో తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవాన్ని కించపరిచేలా, తెలంగాణ ప్రజలను ఢిల్లీలో దొంగలుగా చూస్తున్నారని, ఉద్యోగులు ప్రజల అభివృద్ధిని అడ్డుకుంటున్నారనే విధంగా వాఖ్యలు చేయడాన్ని టీపీటీఎఫ్ తీవ్రంగా ఖండిస్తుందని, ఉద్యోగులు తెలంగాణ అభివృద్ధికి, సంక్షేమానికి వ్యతిరేకం కాదని, ప్రజలు పాలకులకు అధికారాన్ని అప్పగించింది ప్రజలందరీ బాగోగుల కోసమేనని, ఉద్యోగులు కూడా ప్రజలలో భాగమేననే విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తుంచుకోవాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు బుటారి రాజు అన్నారు. స్థానిక టీపీటీఎఫ్ కార్యాలయంలో మంగళవారం జరిగిన డివిజన్ స్థాయి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఉద్యోగులు జి.పి.ఎఫ్, టిఎస్‌జిఎల్ఐ లలో తాము దాచిపెట్టుకున్న సొమ్మును ప్రభుత్వం తిరిగి ఇవ్వకుండా సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉంచడం, ముప్పది ఏళ్ళకు పైగా ప్రభుత్వ ఉద్యోగిగా ప్రభుత్వానికి సేవలు అందించి రిటైర్డ్ అయిన పెన్షనరీ ప్రయోజనాలను చెల్లించాలని డిమాండ్ చేస్తే, ప్రభుత్వం ఉద్యోగులు బోనస్ ఇవ్వాలని ఉద్యమాలు చేస్తున్నారని ప్రజలను, సమాజాన్ని తప్పుదోవ పట్టించే విధంగా ముఖ్యమంత్రి అసత్యాలను మాట్లాడడం శోచనీయమని అన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పొందుపరిచిన హామీలనే డిమాండ్లుగా చేసుకొని నేడు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఉద్యమిస్తున్నవని, ప్రభుత్వం గత పదిహేను నెలలుగా అనేక మార్లు ఉద్యోగ జె.ఎ.సి.తో చర్చలు జరిపి పరిష్కరిస్తామని చెప్పి, నేడు ఉద్యోగులకు మొండి చేయి చూపెడుతూ వంచిస్తున్నదని, ఉద్యోగ జె.ఎ.సి. ప్రభుత్వం ముందు పెట్టిన 57 డిమాండ్లలో సుమారు 40 డిమాండ్లు ఆర్థికేతర సమస్యలని, వీటి పరిష్కారానికి ప్రభుత్వం వేసిన మంత్రుల ఉప కమిటీ అనేది పేరుకే మిగిలిపోయిందని, కాలయాపన చేయడానికకేనని అర్థమైందన్నారు. అనంతరం ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యులు మునిగడప రామాచారి మాట్లాడుతూ... రాష్ట్రం ఆర్థికంగా దివాళ తీయడానికి ప్రభుత్వ పాలకులే బాధ్యత వహించాలని, పాలకులు అడ్వర్టైజ్మెంట్స్ పేర్ల మీద, హెలికాప్టర్ల ప్రయాణాల మీద పెడుతున్న అడ్డగోలు ఖర్చులను తగ్గించి ఆర్థిక పరిస్థితులను మెరుగు పరచకుండా సామాన్య, మధ్యతరగతి ఉద్యోగుల హక్కులకు భంగం కలిగించే విధంగా వ్యవహరించడం సరైనది కాదని అన్నారు. ఉద్యోగులను బెధిరించి, ప్రజలకు ఉద్యోగులకు మధ్య చిచ్చుపెట్టి, తన బాధ్యతల నుండి తప్పించుకొనే ప్రయత్నంలో భాగంగానే ముఖ్యమంత్రి ఉద్యోగులపై అసంబద్ధ వాఖ్యలు చేశారని, ఉద్యోగులుగా న్యాయపరంగా రావాల్సిన హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ ప్రజల సంక్షేమానికి నిలబడతామని అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులతో సమస్యలను చర్చించాలని సానుకూలమైన వాతావరణంలో కల్పించాలని అన్నారు.




## శ్రమ శక్తి అవార్డు గ్రహీత ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు గొనె రామారావుకు సన్మానం

సారపాక, ప్రభాతవార్త : ఇటీవల కార్మిక శాఖ తరపున ప్రతిష్టమైన శ్రమశక్తి అవార్డు అందుకున్న గొనె రామారావును మంగళవారం ఐఎన్‌టియుసి మిత్రపక్షాల నాయకులు, ఇతర అన్ని కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు, కార్మికులు శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఐటీసీ పీఎస్‌పీడీ హెచ్‌ఆర్ జీఎం శ్యామ్‌కిరణ్ ప్రసంగించారు. శ్రమశక్తి అవార్డు గ్రహీత గోనె రామారావుకు యాజమాన్యం తరఫున ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. వారి సేవలను గుర్తించి చిన్న వయసులోని శ్రమ శక్తి అవార్డు రావడం అభినందనీయమని అన్నారు. కార్మికుల సమస్యలు తీర్చడంతోపాటు కంపెనీల అభివృద్ధి కి వారి కృషి అభినందనీయం అన్నారు. అనంతరం ఐటిసి ఐఎన్‌టియూసి ప్రధాన కార్యదర్శి యారం పిచ్చి రెడ్డి మాట్లాడుతూ కార్మికులకు సేవా చేసి వారి సమస్యల కొరకు నిరంతర పోరాటం చేసినందుకు వారికీ ఈ అవార్డు రావటం జరిగిది ఆయన అన్నారు. పూర్తిస్థాయిలో కార్మికులకు ఏ కష్టం వచ్చినా నష్టం వచ్చిన వారు కష్టాల్లో తోడుగా ఉండి వారి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యాజమాన్యం తరుపున జీఎం రాంబాబు, హెచ్ఆర్ రామారావు. మురళి, ఐఎన్‌టియుసి గౌరవ అధ్యక్షులు గొనె దారోగా, టీఎన్‌టీయూసీ అధ్యక్షులు కనకమేడలా హరి ప్రసాద్, కార్యదర్శి జీఆర్‌కే రెడ్డి, బీఆర్‌టీయూ అధ్యక్షులు శంకర్ రెడ్డి, ఏఐటీయూసీ అధ్యక్షులు సింగమనేని ప్రసాద్, సీఐటీయూ వెంకటేశ్వర్లు, బీఎంఎస్ అశోక్ రెడ్డి, కార్మిక నాయకులు మేకల నర్సింహారావు, అబ్దుల్ సలీం, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మధు మహారాజ్, సాబీర్, వెంకట రమణ, వినోద్, కార్యకర్తలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## భద్రాచలంలో నివసిస్తున్న ఇతర దేశాల ముస్లీంలను పంపించండి



భద్రాచలంక్రైం, ప్రభాతవార్త : భద్రాచలం మండల వ్యాప్తంగా అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్, మయన్మార్ రోహింగ్య వంటి దేశాలకు చెందిన ముస్లీంలను గుర్తించి వెంటనే వారి స్వదేశాలకు పంపించాలని భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం తహసిల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రం సమర్పించారు. గత నెల ఏప్రిల్‌లో పహల్గాంలో భారతీయులపై జరిగిన మారణకాండపై ప్రత్యేక దృష్టి సారించిన కేంద్రం ప్రభుత్వం ముఖ్యంగా పాకిస్తాన్, బంగ్లాదేశ్, మయన్మార్ రోహింగ్య దేశాల ముస్లీంలను దేశం నుంచి వారి స్వదేశాలకు వెళ్ళాల్సిందిగా ఆదేశాలు ఇచ్చిందని, అటువంటి వారెవరైనా మన మండలంలో నివసిస్తే భవిష్యత్తులో సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున వెంటనే స్పందించి అటువంటి వారిని స్వదేశాలకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మ, జిల్లా ఉపాధ్యక్షుడు పసుమర్తి సతీష్, జిల్లా కౌన్సిలర్ నిడదవోలు నాగబాబు, మండల అధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు ములిశెట్టి రామ్మోహన్‌రావు, ఆవుల సుబ్బారావు, బోడ సత్యనారాయణ, దేవరపల్లి వెంకటేశ్వర్లు, పీసీ కేశవ్, అల్లాడి వెంకటసుబ్బయ్య, త్రిబుల్‌ఎక్స్ చక్రవర్తి, సీ.హెచ్.వెంకన్న, మండల నాయకులు ఎం.చంద్రశేఖర్, గార్లపాటి శ్రీనివాస్, డీ.పాండురంగాచారి తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్ ముస్లింలను గుర్తించి స్వదేశాలకు పంపించాలి



బూర్గంపహాడ్ ,ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ జిల్లా కమిటీ పిలుపుమేరకు మండల బిజెపి ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ ముజాహిద్ కి వినతి పత్రం అందించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్, మయన్మార్,రోహింగా ముస్లిం వారిని గుర్తించి వెంటనే వారి స్వదేశాలకు పంపించాలని భారతీయ జనతా పార్టీ మండల శాఖ తరపున కోరారు. గత నెలలో ఏప్రిల్ లో పహల్గాంలో భారతీయులపై జరిగిన మారణ కాండ పై ప్రత్యేక దృష్టి సాధించి కేంద్ర ప్రభుత్వం ముఖ్యంగా పాకిస్తాన్ బంగ్లాదేశ్ మయన్మార్ రోహింగ్యా ముస్లింలను దేశం నుండి వారి స్వదేశాలకు వెళ్ళవలసినదిగా ఆదేశించింది అటువంటి వారు ఎవరైనా మన మండలంలో నివసించి ఉన్నట్లయితే భవిష్యత్తులో సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున వెంటనే స్పందించి అటువంటివారిని స్వదేశాలకు పంపవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బీరక సాయిశ్రీను, రాష్ట కౌన్సిల్ మేంబర్ గుగులోత్ బాలునాయక్, సీనియర్ నాయకులు ఏనుగు వెంకట రెడ్డి, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శిభూక్య సీతారామ్ నాయక్, జిల్లా కౌన్సిల్ మేంబర్ చుక్కపల్లి బాలాజీ ,జిల్లా నాయకులు కేసాగని శ్రీనివాస్ గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు భూక్య వెంకట్ ,మాజీ మండల అధ్యక్షులు గడ్డం సతీష్, మండల నాయకులు మేకల రామారావు, కొడెబోయిన రవిపటేల్, దోమల రమేష్ ,యువ మోర్చా నాయకులు అంగోత్ సంతోష్, పాల్గొన్నారు.

## ఘనంగా పాయం పుట్టినరోజు వేడుకలు

**-యువజన నేత భజన ప్రసాద్ నేతృత్వంలో వృద్ధాశ్రమంలో అన్నదానం**

**-రక్తదాన శిబిరం ఏర్పాటు**



బూర్గంపహాడ్,ప్రభాతవార్త: పినపాక నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పుట్టినరోజు వేడుకలు బూర్గంపహాడ్ మండల యువజన నేత భజన ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా మణుగూరు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాయం వెంకటేశ్వర్లు చేత స్వయంగా కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో యువజన నేత ఎడమ కంటి సుధాకర్ రెడ్డి తో పాటు పలువురు యువజన నేతలు, కార్యకర్తలు రక్తదానం చేశారు. అనంతరం భద్రాచలంలోని వృద్ధాశ్రమంలో సుమారు 120 మంది వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సరోజిని వృద్ధాశ్రమంలో ఆశ్రమం నిర్వాహకులను ఆత్మీయంగా సత్కరించారు. ఎందరో అభాగ్యులకు అనునిత్యం సేవాదాతృత్వం చాటుతున్న నిర్వాహకుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్, మాజీ జెడ్పిటిసి బట్ట విజయ్ గాంధీ, మండల యూత్ ప్రెసిడెంట్ హరీష్, బీసీ సంఘం నాయకులు దాసరి సాంబ, చిప్పా రాజు, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ దునుకు రాము, శనగ కిషోర్, దుద్దుకూరి రమేష్, చిర్రా నాని యాదవ్, దేగల వీరభద్రం, తిరుమలరావు,సతీష్ ,సత్తిపండు, పుట్టి ప్రసాద్ ,నవీన్, సంతోష్ ,రాగా కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.



## కార్మికులకు ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోడలను రద్దు చేయాలి

**-మే 20న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె... సీఐటీయూ**

చర్ల, ప్రభాతవార్త : కార్మిక హక్కులను నిహరించివేసే ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఆశా వర్కర్ల వేతనాలు పెంచాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కే.బ్రహ్మాచారి డిమాండ్ చేశారు. లేబర్ కోళ్ల రద్దు వేతనాల పెంపుదల కోసం మే 20న జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కొయ్యూరు సత్యనారాయణపురం పిహెచ్ సిలో మెడికల్ ఆఫీసర్లకు సమ్మె నోటీసులు అందజేశారు. అలాగే పెట్రోల్ బంకుల్లో పనిచేస్తున్న కార్మికుల్లో సమ్మె ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అద్యక్షలు బ్రహ్మాచారి మాట్లాడారు.నాలుగు లేబర్ కోడ్ లు రద్దు కోసం 29 కార్మిక చట్టాలు అమలు కోసం ఎన్‌ఆర్‌హెచ్ఎం ప్రైవేటీకరణ ఆపాలని ఆశ వర్కర్ల కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలనే డిమాండ్స్ పరిష్కారం కోసం మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో మండల వ్యాప్తంగా ఉన్న ఆశ వర్కర్లు అందరూ సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## నేడు భద్రాచలం నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన



భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలం నియోజకవర్గంలో బుధవారం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించనున్నారు. ములుగు జిల్లా వెంకటాపురం, వాజేడు మండలాల్లో అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం మధ్యాహ్నం 1 గంటలకు చర్ల మండలంలోని సుబ్బంపేట గ్రామంలో గ్రామపంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభించనున్నారు. అనంతరం చర్ల మండలంలోని లక్ష్మీకాలనీలో గ్రంథాలయ ప్రారంభం, తేగడ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పునాది రాయి వేయడం వంటి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. అనంతరం 3.45 గంటలకు దుమ్ముగూడెం మండలంలోని చిన్నబండిరేవు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు పునాది రాయి వేయడం, సీసీ రోడ్లను ప్రారంభించడం, సింగవరం పెదవాగు మీదుగా హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు పునాది రాయి వేయడం వంటి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. సాయంత్రం 4.45 గంటలకు భద్రాచలం చేరుకుని కేకే ఫ్యాలెస్ దగ్గరలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు ప్రారంభించడం, కూనవరం రోడ్డులోని ఆశ్రమ హై స్కూల్ బాలికోన్నత పాఠశాలలో ప్రీ -ఫాబ్రికేషన్ డైనింగ్ హాల్ ప్రారంభం, తాతగుడి సెంటర్‌లోని గ్రంధాలయం ఆవరణంలో నూతనంగా నిర్మించిన స్టడీ హాల్ ప్రారంభం వంటి కార్యక్రమాల్లో పాల్గొన్నానున్నారు. అనంతరం పినపాక నియోజకవర్గమైన బూర్గంపహాడ్ మండలం సారపాక ఐటీసీ గెస్ట్ హౌస్టహౌస్‌కు చేరుకోనున్నారు.

# సీఎం చేతుల మీదుగా అవార్డు అందుకున్న పోలీస్ అధికారిని అభినందించిన ఎస్పీ

**కొత్తగూడెం క్రైం, మే 6 – ప్రభాతవార్త:**

రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఈ నెల 5వ తేదీన జరిగిన జీతెలుగు అవార్డ్స్,తెలంగాణ పోలీస్ రియల్ హీరోస్ 2025 కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అవార్డును అందుకున్న సీసిఎస్ ఎస్ఐ ప్రవీణ్‌ను మంగళవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ నిషేధిత గంజాయి అక్రమ రవాణాను సమర్థవంతంగా అడ్డుకొని నిందితులను పట్టుకోవడంలో బాధ్యతగా విధులు నిర్వర్తించినందుకు గాను ఆయన సేవలను గుర్తించి తెలంగాణ పోలీస్ రియల్ హీరోస్2025 అవార్డును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ శాఖలో బాధ్యతగా విధులు నిర్వర్తిస్తూ,ప్రజలకు సేవలందించే అధికారులు, సిబ్బందికి ఎప్పటికైనా ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని అన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన పడి యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం



చేసుకుంటున్నారని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గంజాయి అక్రమ రవాణాను అరికట్టడంలో తన వంతు కృషి చేసిన ఎస్ఐ ప్రవీణ్‌ను ఈ సందర్భంగా అభినందించారు.

# ఏరియా సింగరేణి జిఎంకు సమ్మె నోటీసు అందజేసి జేఏసీ నాయకులు

**కొత్తగూడెం టౌన్, మే 6 – ప్రభాతవార్త:**

మే 20వ తేదీన సార్వత్రిక సమ్మె చేస్తున్నట్లు అందులో భాగంగా సింగరేణి కాంట్రాక్టు కార్మికులు పాల్గొన నున్నారని, ఈ సమ్మె సందర్భంగా అన్ని యూనియన్లు చేస్తున్న డిమాండ్ల పరిష్కారం కోసం సింగరేణి యాజమాన్యం సహకరించాలని కోరుతూ మే 20వ తేదీన దేశవ్యాప్త సమ్మె నోటీసును సింగరేణి ఏరియా ఎస్ ఓ టు జి ఎం కోటిరెడ్డికి సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు అందించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా కార్మిక హక్కులను కాలరాస్తూ బిజెపి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ సమ్మె చేస్తున్నట్లు వారు తెలిపారు. అనేక సంవత్సరాల నుండి కార్మికుల సంక్షేమం కోసం వారి హక్కుల సాధన కోసం పోరాటాలు వల్ల కార్మిక చట్టాలను రూపొందించుకొని హక్కులు సాధించుకున్నామని వారన్నారు. అట్టి హక్కులను మళ్లీ తిరగరాస్తు 28 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా కుదించి కార్మిక హక్కులను హరించే వేసే విధంగా నేటి బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని వారన్నారు . ఒకవైపు ధరలు 400 శాతం పెరిగాయని అందుకు అనుగుణంగా కాంట్రాక్టు కార్మిక వేతనాలు రోజు రోజుకు దిగజారిపోయి బానిస బతుకుల్లాగా



తయారయ్యాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు శక్తి పడిపోయి బ్రతుకు బండి లాగ లేని స్థితికి దిగజారిన కార్మిక వర్గం ఒక్క తాటిపైకి వచ్చి మే 20న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు భూక్య రమేష్, పెద్దబోయిన సతీష్, మడిపల్లి కరుణాకర్, గూడెల్లి యాకయ్య, భాషబోయిన రవి, తాండ్ర విజయ్, ఎం చంద్రశేఖర్ , మంద శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇతర దేశస్తులను వెంటనే పంపించివేయాలి

**లక్ష్మీదేవిపల్లి, మే 6 – ప్రభాతవార్త:**

పాకిస్తాన్ బంగ్లాదేశ్ మయన్మార్ రోహింగ్యా ముస్లింలను వెంటనే పంపేయాలి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ డిమాండ్ చేశారు. బిజెపి పార్టీ ఆధ్వర్యంలో లక్ష్మీదేవిపల్లి మండల తాసిల్దార్ కి వినతి పత్రం వినతి పత్రం అందజేశారు. అనంతరం గాంధీ నాయక్ మాట్లాడుతూ... పహల్గాం లో భారతీయులపై జరిగిన మరణకాండ దురదృష్టకరమని అన్నారు కేంద్ర ప్రభుత్వం పాకిస్తాన్ బంగ్లాదేశ్ మయన్మార్ రోహింగ్యా ముస్లింలను దేశం నుండి వెళ్లిపోవాలని ఆదేశించారు మండలంలోని ఎవరైనా అటువంటి వారి ఉంటే వారి వారి దేశాలకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ కోరారు ఈ కార్యక్రమంలో పైడిపాటి రవీందర్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, నాయకులు రావుల రాము, పరపతి వెంకన్న, రెడ్డెం నవీన్ కుమార్, తేజావత్ అరుణ, కంచర్ల ధనలక్ష్మి, చంద్రగిరి రమాదేవి, కళావతి, పవన్ కళ్యాణ్, తదితరులు



పాల్గొన్నారు

# సమ్మర్ కోచింగ్ క్యాంపు ప్రారంభం

**కొత్తగూడెం టౌన్, మే 6 – ప్రభాతవార్త:**

జిల్లా వ్యాప్తంగా 50 సెంటర్లలో ఉచిత సమ్మర్ క్యాంప్ కోచింగ్ ప్రారంభించబడినది, అందులో భాగంగానే సుంచుపల్లి మండలంలో రుద్రంపూర్ ఉన్నత పాఠశాల, జిహెచ్ఎస్ బాబు క్యాబ్ నందు ఈ క్యాంపు మొదలైనది, ఇందులో భాగంగా జడ్పీహెచ్ఎస్ రుద్రంపూర్‌లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారి బాలాజీ అధ్యక్షతన దాదాపు 86 మంది విద్యార్థులతో సమ్మర్ క్యాంప్ ప్రారంభించబడినది. ఈ క్యాంపులో విద్యార్థులకు యోగ, డాన్స్, డ్రాయింగ్, హ్యాండ్ రైటింగ్, ఇండోర్ గేమ్స్ నేర్పబడుచున్నది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గ్రామ పెద్దలు రజాక్, యాకయ్య ,మాజీ సర్పంచ్ సాగర్, సాఫ్ట్ బాల్ నవీన్, పెనగడప హై స్కూల్ హెచ్‌ఎం చంద్రశేఖర్ ,పాఠశాల ఉపాధ్యాయులు గణేష్ , వ్యాయామ ఉపాధ్యాయురాలు కవిత ,ధీరజ్ , సి .ఆర్ .పి



.రవీందర్ ,డాన్స్ మాస్టర్ నరసింహారావు, డ్రాయింగ్ మాస్టర్ రాధ, గ్రామపెద్దలు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# జమ్ము కాశ్మీర్ అమరులకు నివాళి... అన్నదానం

**కొత్తగూడెం టౌన్, మే 6 – ప్రభాతవార్త:**



ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్, ఉమెన్స్ గిల్డ్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం జమ్ము కాశ్మీర్లోని పేహల్గామ్ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాప సూచికంగా కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో కొవ్వొత్తులు వెలిగించి ర్యాలీ నిర్వహించడం జరిగింది. అమరవీరుల స్థూపం వద్ద మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఎస్‌జీఎఫ్ ఉమెన్స్ గిల్డ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆకలితో ఇబ్బంది పడుతున్న, వీధుల్లో ఆశ్రయం పొందుతూ జీవనం సాగిస్తున్న వారికి భోజనం ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఎస్ జి ఎఫ్ ఉమెన్స్ గిల్డ్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ నూరి మెహరున్నీసా, ప్రధాన కార్యదర్శి చిట్టిమళ్ళ శ్వేత, కోశాధికారి సోనా, ఉపాధ్యక్షురాలు జరీనా, కోఆర్డినేటర్ మేకల జ్యోతిరాణి, ముఖ్య ప్రతినిధులు నసీం పాషా ,అంజమ్మ, కళ్యాణి , ఎస్‌జీఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ముహమ్మద్ ఖాసిం, కోశాధికారి చిట్టిమల్ల బ్రహ్మం తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

# అర్హులను ఎంపిక చేయాలి...

**రుద్రంపూర్, మే 6 – ప్రభాతవార్త:**



సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ పోస్టుల భర్తీలను స్థానిక జనరల్ అసిస్టెంట్ (అండర్ గ్రౌండ్) లతో భర్తీ చేయుట కోసం నూతనంగా విడుదల చేసిన సర్క్యులర్‌లో సర్ఫేస్ లో ఉన్న జనరల్ అసిస్టెంట్ పోస్టులను ఐదు సంవత్సరాల అండర్ గ్రౌండ్ సర్వీస్ చేసినవారే అర్హులుగా సర్క్యులర్ విడుదల చేయడమైనది, అలాగే సింగరేణి ఏరియాలలో ఏ ఏరియాలోనైనా సర్ఫేస్ లో జనరల్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలంటే కచ్చితంగా కంపెనీ మొత్తం జనరల్ అసిస్టెంట్ (అండర్ గ్రౌండ్) వారి సీనియార్టీ ప్రకారంగా చేస్తామని సర్క్యులర్లో పొందుపరిచారు. అలా కాకుండా స్థానిక ఏరియాలలో(అండర్ గ్రౌండ్) లో పనిచేసే జనరల్ అసిస్టెంట్ లను సీనియార్టీ ప్రకారం సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ లుగా భర్తీ చేయాలి, అలా చేయడంవల్ల అండర్ గ్రౌండ్ లో పని చేయుచున్న జనరల్ అసిస్టెంట్లకు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ పోస్టులను స్థానికంగా అవకాశం ఇచ్చినచో ఉత్పత్తి ఉత్పాదకత పెంచడంలో సఫలీకృతలవుతారు, తద్వారా ఎవరి ఏరియాలో పనిచేస్తున్న జనరల్ అసిస్టెంట్ (అండర్ గ్రౌండ్) ఉద్యోగులు వారి ఏరియాలోని జనరల్ అసిస్టెంట్ (సర్ఫేస్) గా కొనసాగించలని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు గారికి కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ మెమోరండం ఇవ్వడం జరిగింది.ఇందుకు సానుకూలంగా స్పందించిన జిఎం గారు ఈ మెమోరండం ను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని అన్నారని అన్నారు.

# వలస దారులను గుర్తించి వారి దేశాలకు పంపించండి: బిజెపి

## - రెవెన్యూ కార్యాలయం, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బిజెపి నాయకులు

చంద్రుగొండ ప్రభాతవార్త :





తెలంగాణా రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు వలస పాకిస్తాన్, బంగ్లాదేశ్, దేశాల నుంచి వచ్చిన అక్రమ వలసదారులను గుర్తించి వెంటనే వారి దేశాలకు పంపించాలని. మంగళవారం చంద్రుగొండ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు నల్లమోతు రఘుపతిరావు ఆధ్వర్యంలో రెవెన్యూ కార్యాలయము, పోలీస్ స్టేషన్ లో బిజెపి నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ... ఇటీవల జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం లోని పహల్గామ్ ప్రాంతంలో పాకిస్థాన్ తీవ్రవాదులు పర్యాటకులను అత్యంత క్రూరంగా చంపారని. ఇటువంటి సంఘటన జరగటం దురదృష్టకరమన్నారు. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వము పాకిస్తానీలు భారతదేశంలో ఉంటే వెంటనే దేశాన్ని విడిచిపెట్టి వెళ్లాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. కావున చంద్రుగొండ మండల వ్యాప్తంగా ఎవరైనా పాకిస్తాన్, అదేవిధంగా అక్రమంగా ఉంటున్న బంగ్లాదేశ్, బర్మా, రోహ్యాంగాలు ఉంటే వారిని గుర్తించి వెంటనే వారి దేశం వెళ్లే విధంగా చూడాలని కోరారు. అలాగే ప్రజలు కూడా ఇటువంటి అక్రమ వలసదారుల విషయము మీ దృష్టికి వస్తే అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రస్తుతము భారత్ పాకిస్తాన్ దేశాల మధ్య వాతావరణ నెలకొన్నవేళ అందరూ కూడా జాగ్రత్త వహించాలని, ఇటువంటి సమయంలో దేశానికి ప్రతి ఒక్కరు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గుగులోత్ రాజేష్ నాయక్, రాష్ట్ర బిజెపి గిరిజన మోర్చ కౌన్సిల్ సభ్యులు భూక్య కుమార్ నాయక్, జిల్లా నాయకులు మోహన్ నాయక్, భోగి కృష్ణ, సీనియర్ నాయకులు కుక్కడపు రామారావు, భూక్యరాంపండు, మరకాల రవీందర్ రెడ్డి, గుగులోత్ శ్రీనివాస్, జంగా సత్యనారాయణ రెడ్డి, రసపుత్ర వందనం, కోడెం నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మారిన జర్నలిస్టు సమస్యలు పరిష్కారం కావట్లేదు

## - హెల్త్ కార్డులు, అక్రిడేషన్లు వెంటనే ఇవ్వాలి

## - తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య

పాల్వంచ, మే 6 – ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వాలు మారిన జర్నలిస్ట్ ల సమస్యలను పట్టించుకోవడంలేదని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఇండ్ల స్థలాలు,హెల్త్ కార్డులు, అక్రిడియేషన్స్ ఇవ్వాలని కార్డులు మంగళవారం పాల్వంచ ప్రెస్ క్లబ్ లో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు రాళ్ల బండి కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు లో జర్నలిస్టులు ప్రాణాలు తెగించి ఉద్యమంలో ముందు భాగాన నిలిచారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత వచ్చిన ప్రభుత్వాలు జర్నలిస్టు సమస్యలను విస్మరించి వారి మనోభావాలు దెబ్బతినే విధంగా చేస్తున్నాయని అన్నారు. హెల్త్ కార్డులు పూర్తిస్థాయిలో ఇవ్వకపోవడంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ఇప్పటివరకు 500 మంది జర్నలిస్టులపైగా చనిపోయారని అన్నారు. మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలు వీధిన పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు వృత్తిపరమైన బాధ్యతలు పెరిగినప్పటికీ వారికి సామాజిక భద్రత లేకుండా పోయిందని అన్నారు. వారిపై జరుగుతున్న దాడులకు వెంటనే రక్షణ చట్టాలు తేవాలని డిమాండ్ చేశారు. మృతి చెందుతున్న వర్కింగ్ జర్నలిస్టుల కుటుంబాలకు రూ. 20 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, హెల్త్ కార్డులు అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో అనుమతించే విధంగా చర్యలు తీసుకోవాలని, పెండింగ్ లో ఉన్న అక్రిడేషన్ కార్డులను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టు సైతం వారి వృత్తి నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ సమాజంలో ప్రత్యేక గుర్తింపులు పొందాలని, పేదల పక్షాల నిలబడి ప్రభుత్వ పథకాలు వారికి అదే విధంగా వార్త కథనాలు ప్రచురించాలని, అవినీతి, అక్రమాలను ఎప్పటికప్పుడు ఎండ కట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఈ. చంద్రశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. రాజశేఖర్ మాట్లాడుతూ విలువలు, విశ్వాసనీయత ఆధారంగా జర్నలిజం పరిరక్షణ కోసం కృషి చేయాలనీ కోరారు. ఫెడరేషన్ నాటి నుంచి నేటి వరకు జర్నలిస్టుల హక్కుల కోసం ఉద్యమిస్తున్నాదని , ఖమ్మం జిల్లా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ కార్యదర్శి కె. శ్రీనివాసరెడ్డి, కొత్తగూడెం జిల్లా దిశ రిపోర్టర్ సతీష్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు దాసరి వెంకటేశ్వరరావు, రాళ్ల బండి కృష్ణమూర్తి కొండ్రు వేణు, దమ్మాలపాటి వెంకన్న, సోమనపల్లి వెంకటేశ్వర్లు, నంది పాటి రమేష్, జిల్లాలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వలసలను వెంటనే పంపించివేయాలి

## - బీజేపీ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి

పాల్వంచ టౌన్, మే 6 – ప్రభాతవార్త:



పాకిస్తాన్,మయన్మార్,బంగ్లాదేశ్ నుండి మన దేశానికి అక్రమంగా వలస వచ్చి పాల్వంచ పట్టణ, మండల పరిధిలో నివసిస్తున్న రోహింగ్యాలను గుర్తించి,వెనక్కి పంపేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెర్వు శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం రాష్ట్ర భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు పాల్వంచ పట్టణ మండల కమిటీ ఆధ్వర్యంలో నాయకులు పాల్వంచ తహశీల్దార్ కు వినతిపత్రం అందించారు. అనంతరం చింతలచెరువు శ్రీనివాస్ రావు మాట్లాడుతూ... గత నెలలో జమ్మూ కాశ్మీర్ పహల్గాం ప్రాంతంలో జరిగిన ఉగ్రదాడిలో 28 మంది అమాయక పౌరులను పాకిస్తాన్ ఉగ్రవాదులు పొట్టనపెట్టుకొన్నరని, ఈ క్రూరమైనా దాడిని ఖండిస్తూ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు కు అన్ని మండల హెడ్ కోటర్ లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ నేపద్యంలో పాకిస్తాన్ చర్యలకు వ్యతిరేకంగా ప్రపంచంలోని అనేక దేశాలు భరత్ కు అండగా నిలుస్తున్నాయని, ప్రధాని నరేంద్ర మోడీ ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సంకల్పించారని, ఈ నేపథ్యంలో భారత రక్షణ దళాలకు పూర్తి స్వేచ్ఛనియడం శుభ పరిణామమణి,పేర్కొన్నారు. అందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా అక్రమంగా నివసిస్తున్న ఎటువంటి చె పత్రాలు లేకుండా, గడువు ముగిసిన వీసాలు కలిగి ఉన్న, లేదా వీసాలు సస్పెండ్ చేయబడిన అక్రమ వలసదారులందర్నీ గుర్తించి అధికారులు వెంటనే దేశ బహిష్కరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పట్టణ, మండల అధ్యక్షులు రాపాక రమేష్, పోలోజు క్రాంతికుమార్, భూక్యా రవినాయక్, కటికల రంజిత్, బీమాల్ జైన్,కనుకుంట్ల వెంకటరెడ్డి, తాటికొండ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.




# గురుకుల పాఠశాలలో ఎంపికైన విద్యార్థులకు అభినందనలు

## - ప్రధానోపాధ్యాయులు జోగరాంబాబు

ఆళ్లపల్లి మే 06 ప్రభాతవార్త:





మండల కేంద్రంలో మైలారం గ్రామ పాఠశాలలలో చదువుతున్న నాలుగవ తరగతి విద్యార్థులకు గురుకులంలో ఐదో తరగతి ఎంపిక కొరకు పరీక్షలు రాసి విజయం సాధించిన గురుకులపాఠశాలలో. ఐదో తరగతి విద్య అభ్యసించే ఎం శ్రీ వరుణ్ ఈ అశ్విన్ బాబు అనే విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు జోగా రాంబాబు జి కుమార్ రాజా ఆనందంగా ఉత్సాహంగా విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ చిన్నతనంలోని మైలారం గ్రామ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న ఎం వరుణ్ ఈ అశ్విన్ బాబు విద్యను అభ్యసించే విద్యార్థులు ఐదో తరగతి కోసం గురుకులంలో పరీక్ష రాసి విజయం సాధించిన విద్యార్థులకు హర్షం వ్యక్తం చేస్తున్నామనీ ప్రధానోపాధ్యాయులు జోగ రాంబాబు అన్నారు. తెలుగు రాష్ట్రాలలో ఉన్నతమైన విద్యకు మార్గదర్శమైన గురుకుల పాఠశాలలో విద్యార్థులు ఎంపిక కావడం ఎంతో హర్ష నియమని చదువు పట్ల ఆసక్తి సూపి పట్టుదల ఉంటే ఉన్నత శిఖరాలని ఎక్కవచ్చని ఇది ఈ విద్యార్థులకు ఈ విజయానికి ఆరంభం మాత్రమేనని ఇంకా ఎంతో దూరం వెళ్ళాలని తోటి విద్యార్థులకు మీ ఆశయాలే మీ పట్టుదలే వారికి ఆదర్శప్రాయం కావాలని మంచి విద్యను అభ్యసించి మంచి విలువలను పొందాలని మీరు రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని వారన్నారు.

# త్రివేణి విద్యార్థులను అభినందించిన పాల్వంచ సీఐ

పాల్వంచ టౌన్, మే 6 – ప్రభాతవార్త:




పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులందరికీ పాల్వంచ పట్టణ సీఐ సతీష్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. పిల్లలు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకునేలా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు నిరంతరం శ్రమిస్తూ ఉంటారని వారి ఆశయాలు నెరవేరేలా ప్రణాళిక యుతంగా పట్టుదలను కలిగి ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జి నేతాజీ, ఇన్చార్జ్ దయానంద చారి, అఫ్జల్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్లు గొల్లపూడి వీరేంద్ర చౌదరి, గొల్లపూడి జగదీష్, సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

# మధిర పట్టణంలో భూగర్భ కేబుల్ ద్వారా విద్యుత్ సరఫరా

- సర్వే నిర్వహించిన అధికారులు
- రెండు రోజుల్లో డిపిఆర్ సిద్ధం
- వివరాలు వెల్లడించిన ఎస్ ఈ శ్రీనివాసచారి

**మధిర మే 6 ప్రభాతవార్త :**

మధిర నియోజకవర్గం కేంద్రాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దే చర్యలో భాగంగా భూగర్భ కేబుల్ నిర్మాణంతో విద్యుత్ సరఫరా చేసేందుకు ఆ శాఖ అధికారులు మంగళవారం పట్టణంలో సర్వే నిర్వహించారు. డిప్యూటీ సీఎం విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క రెండు రోజుల క్రితం మధిరలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను ప్రారంభించిన సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులతో సమావేశమైన సంగతి విధితమే. ఈ నేపథ్యంలో ఆయన ఇచ్చిన ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ ఎస్ ఈ శ్రీనివాసచారి నేతృత్వంలో అధికారుల బృందం పట్టణంలో భూగర్భ కేబుల్ వ్యవస్థ ను ఏర్పాటు చేయడానికి గల సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. ఆత్కూరు గ్రామ జంక్షన్ నుండి పట్టణంలోని అన్ని ప్రధాన కూడళ్ళు అనుసంధానించే విధంగా అండర్ గ్రౌండ్ కేబుల్ నిర్మాణం చేపట్టి నిరంతరం విద్యుత్ సరఫరాకు అవసరమైన మార్గదర్శక ప్రణాళిక ప్రతిపాదనలను సిద్ధం చేయనున్నట్లు ఎస్ ఈ తెలిపారు. పట్టణంలో పరిశీలనలు నిర్వహించిన అనంతరం సబ్ డివిజన్ పరిధిలోని అధికారులతో పాటు డి పి ఆర్ తయారుచేసే ఏజెన్సీ ప్రతినిధులు భరత్ భూషణ్ తో సబ్ డివిజన్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ఉన్న



ప్రధాన ప్రాంతాలు, రైల్వే ట్రాక్ విభజన, ప్రధాన రహదారి మీదుగా నిర్మించే కేబుల్ వ్యవస్థకు అనుసంధాన ప్రక్రియ, నిర్వహణ తీరు తదితర అంశాలను పట్టణంలో ప్రస్తుతం భవిష్యత్తులో ఉండనున్న డిమాండ్ తదితర విషయాలను క్రోడీకరించి డిపిఆర్ ను సిద్ధం చేయనున్నారు. సమావేశం అనంతరం ఎస్ ఈ శ్రీనివాసచారి మాట్లాడుతూ, డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు ప్రతిపాదనలను రెండు రోజుల్లో సిద్ధం చేసి ఆయనకు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ భూగర్భ కేబుల్ నిర్మాణం వలన వ్యయబారం తగ్గడంతో పాటు తరచుగా సంభవించే ఈదురు గాలులు వర్షాల వలన విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా ఉంటుందని తెలిపారు. సమావేశంలో విద్యుత్ శాఖ వైరా డివిజన్ డిఈ శ్రీనివాసరావు, కన్స్ట్రక్షన్ డిఇ హీరాలాల్, ఆర్ అండ్ బి డిఈ శంకరరావు, మున్సిపల్ డిఈ నరేష్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏడిఈ లు అనురాధ, నాగమల్లేశ్వరరావు మధిర పట్టణ ఏఈ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# తూటికుంట్ల సీతానగరం గ్రామాలలో భూ భారతి రెవెన్యూ సదస్సు విజయవంతం

**బోనకల్, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని తూటికుంట్ల. సీతానగరం గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సు ను మంగళవారం నిర్వహించారు. ఈ సదస్సులో రైతుల వద్ద నుండి భూములకు సంబంధించిన దరఖాస్తులనుఅధికారులు తీసుకున్నారు. బోనకల్. తాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్. మధిర తాసిల్దార్ రాంబాబు మాట్లాడుతూ భూభారతి చట్టంతో రైతులకు కలిగే ప్రయోజనాలను తెలుసుకోవాలన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం ఈ సదస్సులో రైతులు దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దరఖాస్తులను పరిశీలించి రైతులకు ప్రయోజనం కలిగేలా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ లు నవీన్ కుమార్. మైథిలి. రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముదిగొండలో క్షేత్ర స్థాయిలో పర్యటించిన ఏడీఏ విజయ చంద్ర

**ముదిగొండ ప్రభాతవార్త మే 6:**



ముదిగొండ మండల పరిధిలోని మాధాపురం, చిరుమర్రి, వనం వారి కిష్టాపురం పమ్మి రైతు వేదికలలో క్షేత్ర స్థాయిలో పర్యటించిన ఏడీఏ విజయ చంద్ర అనంతరం రైతులతో సంభాషించారు రైతు గుర్తింపు కార్డు నమోదు కార్యక్రమం మరియు రైతుల నమోదు గురించి, నకిలీ విత్తనాలు, వేసవిలో లోతుగా నేల దున్నడం, నాణ్యమైన విత్తనాలను ఎలా కొనుగోలు చేయాలి భూసార పరీక్ష



యొక్క ప్రాముఖ్యత, ఎరువుల వాడకం తగ్గింపు, పచ్చి ఎరువు ప్రాముఖ్యత మరియు దాని ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించారు. మేడేపల్లిలోని వరి కొనుగోలు కేంద్రాలను కూడా సందర్శించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి వేణు యాదవ్, ఆయా గ్రామాల ఏఈఓ లు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యాన్ని సొసైటీ ద్వారా కొనుగోలు చేస్తము

- రైతులు ఎవరు అధైర్య పడొద్దు
- సొసైటీ డైరెక్టర్ పర్చగాని లక్ష్మణ్



**చింతకాని ప్రభాతవార్త మే 06:**

రైతులు పండించే ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం సొసైటీ ద్వారా కొనుగోలు చేస్తుందని నాగులవంచ సహకార పరపతి సంఘం డైరెక్టర్ పర్చగాని లక్ష్మణ్ అన్నారు. మండల పరిధిలోని చిన్నమండవా గ్రామంలో వృధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చిన్నమండవ గ్రామంలో రైతులు కల్లాల్లో ఆరబోసిన వరి ధాన్యాన్ని సొసైటీ సీఈవో యలమూడి శ్రీనివాసరావుతో కలసి పరిశీలించారు. ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని ఆయన అన్నారు. నాగులవంచ సహకార పరపతి సంఘం ద్వారా ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులెవరు అధైర్య చెందాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో.కాశిమాల ప్రకాశం, బండి కృష్ణ, మోర్ల లక్ష్మణ్, డోకుపర్తి రామారావు, పర్చగాని వెంకటి, కాశిమాల వెంకటి, రాచకొండ వీరయ్య మరియు పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా పినపాక ఎమ్మెల్యే పాయం జన్మదిన వేడుకలు

**మణుగూరు, ప్రభాతవార్త, మే06 :**

మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్‌లో మంగళవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలను కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యే పాయంకు పుష్పగుచ్చాలు అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రక్తదాన శిబిరం ఏర్పాటుచేసి అభిమానులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. తొలుత ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కార్యకర్తలు, అభిమానుల నడుమ కేక్ కట్‌చేసి పంపిణీ చేశారు. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యే పాయంకు ప్రత్యేకంగా ఫోన్‌చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు శివసైదులు, మహిళా మండల



అధ్యక్షురాలు సౌజన్య, అన్నిమండలాల కాంగ్రెస్‌పార్టీ నాయకులు, యూత్‌కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

- బైక్ ర్యాలీ నిర్వహించిన కార్యకర్తలు, అభిమానులు

**పినపాక ప్రభాతవార్త:**

నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జన్మదిన సందర్భంగా మండల కేంద్రలోని ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. మండల



పరిధిలోని ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు జన్మదిన సందర్భంగా పలు గ్రామాలలో పాయం అభిమానులు, కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ ప్రజలు తనపై చూపించిన అభిమానానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. తన పుట్టిన రోజున అన్నదానం, వైద్య శిబిరాలు, నిత్యావసర సరుకుల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించిన అభిమానులకు ప్రత్యేకంగా కృతజ..తలు తెలిపారు.

# ఈనెల 10వ తేదీన చంద్రుగొండలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క భారీ బహిరంగ సభ

**-భట్టి చేతులు మీదుగా ఇందిర గిరి సౌర జల వికాసం ప్రారంభం**
**-నియోజకవర్గంలో నూతన విద్యుత్ ఉపకేంద్రాలకు శంకుస్థాపన**
**-అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ**
**-భద్రాచలం ఐటిడిఎపిఓ రాహుల్**



**చంద్రుగొండ ప్రభాతవార్త :**

ఈ నెల 10వ తేదీన ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చేతుల మీదుగా పోడు సాగు రైతులకు ఇందిర గిరి సౌర జల వికాసం పాదకాన్ని ప్రారంభించడం జరుగుతుందని. అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బెండలుపాడు గ్రామ శివారు అటవీ ప్రాంతాన్ని ఆనుకొని ఉన్న పోడు సాగు భూముల్లో ఏర్పాటు చేస్తున్న సౌర విద్యుత్ బోర్లను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐటీడీఏ పీవో బి రాహుల్ తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడే ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శాసనసభ్యులు మాట్లాడుతూ... ఎన్నో ఏళ్లుగా పోడు వ్యవసాయంపై ఆధారపడ్డ గిరిజన రైతులకు బోర్లు విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో వర్షాభావ పరిస్థితులపై ఆధారపడటం వల్ల సరైన సమయంలో వర్షాలు పడక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని. ఇదే విషయాన్ని గ్రహించిన కాంగ్రెస్ ప్రభుత్వం పోడు సాగు రైతులకు ఇందిర గిరి సౌర జల వికాసం పథకం ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకం ద్వారా 100 శాతం సబ్సిడీ ద్వారా పోడు రైతుల భూముల్లో బోర్లు వేసి సోలార్ మోటర్లు అమర్చడం జరుగుతుందన్నారు. ఈ పథకాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం, బెండలపాడు గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా తొలి విడతగా రెండు బోర్లను సోలార్ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ బోర్లను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేతులు మీదుగా ఈనెల 10వ తేదీన ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మండల వ్యాప్తంగా ఉన్న పోడు సాగు రైతులందరికీ ఈ పథకం విడతలవారీగా వర్తింప చేస్తామని తెలిపారు. రెండున్నర ఎకరాల ఉన్నప్పుడు పట్టాదారులందరికీ ఈ పథకం వర్తింప చేస్తామన్నారు అలాగే అర ఎకరం, ఎకరం ఉన్న రైతులను ఒకటి చేసి వారి భూముల్లో కూడా బోర్లు వేయడం జరుగుతుందన్నారు. ఈ మండలంలో 697 మంది పోడు రైతులకు ఈ పథకం లబ్ధి చేకూరుతుందన్నారు. బోరు తో పాటు సోలార్ అలాగే డ్రిప్పు కూడా ఇవ్వడం జరుగుతుందని. దీని పూర్తి కర్చు సుమారు రూ 6 లక్షల రూపాయలు అవుతుందని. ఇది రైతులకు 100 శాతం సబ్సిడీపై అందించడం జరుగుతుందన్నారు. అలాగే నియోజకవర్గం లోని కావిడికుంట, తిరుమలకుంట, ఆసుపాక, అశ్వరావుపేట, అచ్యుతాపురం, పార్కులగండి, గ్రామాల్లో నిర్మించబోయే విద్యుత్ ఉప కేంద్రాలకు సంబంధించిన పైలాన్ ను ఆవిష్కరించి శంకుస్థాపనలు చేస్తారు. అనంతరం పోడు రైతులతో కలిసి భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కావున ఈ బహిరంగ సభకు నియోజకవర్గంలోని పోడు సాగు రైతులు, మండల ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జియాలజిస్ట్ శాఖ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధికారి రాజ్ కుమార్, రెడ్కో (సౌర విద్యుత్) ఉమ్మడి ఖమ్మం జిల్లా మేనేజర్ పి అజయ్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ ఎండి నయీమ్, తహశీల్దార్ బి సంధ్యారాణి, ఎంపీడీవో బయ్యారపు అశోక్, విద్యుత్ శాఖ ఏఈ ఎంఎల్ నరసింహారావు, ఎంపీఓ ఖాన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మాలోత్ బోజ్యా నాయక్, నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి, మండల సీనియర్ నాయకులు చంద్రు విజయ్, నల్లమోతు రమణ, తుమ్మలపల్లి సురేష్, గాదె శివప్రసాద్, జిల్లా దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్, బి కోటేశ్వరరావు, మల్లెం కృష్ణయ్య, ఇమ్రాన్, వసీం, షబ్బీర్, తదితరులు పాల్గొన్నారు.





# వరి రైతుకు ఉరేనా..?

**-వ్యవసాయ,మార్కెటింగ్ శాఖల మంత్రి సొంత జిల్లాలో ఏమిటీ దుస్థితి**
**-దాన్యం కొనుగోలు లో విఫలమైన ప్రభుత్వ యంత్రాంగం**
**-కంటిమీద కునుకు లేని రాత్రులు గడుపుతున్న ధాన్యం రైతులు**
**-ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చి నెలలు గడుస్తున్న పూర్తవని కాటాలు**
**-కొనుగోలు కేంద్రాల్లో సంచుల సమస్య, లారీల సమస్య,ఖాటా వేసే హమాలీల, పట్టాల సమస్యల తో సతమతమవుతున్న రైతాంగం**


**పెనుబల్లి,మే,06ప్రభాత వార్త :**

ఆరుగాలం కష్టపడి లక్షల కొద్ది పెట్టుబడి పెట్టి చీడ పీడల నుంచి కాపాడుకొని ధాన్యం పండించిన రైతాంగానికి చివరికి కష్టాలే మిగిలాయి. ప్రభుత్వం మాటలు నీటి మీద మూటలుగానే మిగిలిపోయాయి. రైతాంగం ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు చేర్చి నెలలు గడుస్తున్న నేటి వరకు కాటాలు పూర్తవకపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతాంగం అనేక సమస్యలతో సతమతమవుతున్నారు. కాటాలు వేసేందుకు సంచులు సమస్య, కాటాలు వేసిన సంచులను మిల్లులకు చేర్చేందుకు లారీల సమస్య, ధాన్యాన్ని కాపాడుకునేందుకు పట్టాల సమస్య ఇలా అనేక సమస్యలతో బిక్కు బిక్కుమంటూ నెలల కొద్ది కల్లాల్లోనే నిద్రపోతున్నారు. అధికార యంత్రాంగం ధాన్యం కొనుగోలు కేంద్రంలో అలసత్వం వహించడంతో క్షేత్రస్థాయిలో సిబ్బంది రైతాంగాన్ని పట్టించుకోవడం లేదు. కొనుగోలు కేంద్రాలకు చేరిన దాన్యంలో పావలా వంతు దాన్యం కూడా కాటాలు పూర్తవలేదు. సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించిన నాధుడే కరువయ్యాడు. మిల్లర్లు సైతం ధాన్యాన్ని దించుకోలేమని చేతులెత్తేయడంతో గత రెండు మూడు రోజులుగా ధాన్యాన్ని పక్క జిల్లాలకు పంపిస్తున్నారు. పక్క జిల్లాలకు ధాన్యాన్ని పంపించే విషయంలో కూడా రైతాంగానికి ప్రభుత్వ యంత్రాంగం సహకారం అంతంత మాత్రమే. ధాన్యం ఒకేసారి కొనుగోలు కేంద్రాలకు చేరడంతో ధాన్యాన్ని కాటా వేసే హమాలీల కొరత కూడా రైతులను వేధిస్తోంది. ఈ సమస్యలన్నీ ఇలా ఉంటే నిత్యం అకాల వర్షాలతో వరుణుడు సైతం కనికరించక రైతాంగం బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. పండించిన పంట నెలకొద్ది కొనుగోలు కేంద్రాల్లోనే



ఉండడంతో కొంతమంది రైతులు తీవ్ర నిరాశకు గురై దళారులకు అమ్మి వచ్చిన కాడికి జేబులో వేసుకుందామని నిర్ణయించుకున్న రైతులు కోకొల్లలు. ఇదే అదును గా భావించిన దళారీలు క్వింటా దాన్యం 1800 రూపాయలకే కొనుగోలు చేస్తూ జేబులు నింపుకుంటున్నారు. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికలు లేక ప్రజాప్రతినిధులు లేక, మితిమీరిన రాజకీయ జోక్యం, బహు నాయకత్వం, అధికార పార్టీలోని వర్గ పోరు సైతం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాటాలు పూర్తి అవకపోవడానికి ప్రధాన కారణం. అనేక గ్రామాల్లో ఇప్పటికీ ఇదే తంతు కొనసాగుతుండడంతో అధికార యంత్రాంగం సైతం తలలు పట్టుకొంటున్నారు. ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో ఇంత జరుగుతున్నా మంత్రుల సమీక్షలు లేవు, అధికారులకు ఆదేశాలు లేకపోవడం పట్ల రైతాంగం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బోనస్ వస్తుంది అని ఆశపడి అనేక వ్యయ ప్రయాశలకోర్చి సన్నరకం ధాన్యం పండించిన రైతాంగం పరిస్థితి మరీ ఆగమ్యగోచరంగా మారింది. విత్తు కాటా వేస్తే వట్టుపెట్టు. మిల్లరలు, ధళారులు సైతం వీరి మొఖం వంక చూడక పోవడం తో దిక్కు తోచని స్థితి లో ఉన్నారు. మంత్రులు, ప్రభుత్వ యంత్రాంగం ఇంకానైనా దృష్టి పెట్టి కొనుగోలు కేంద్రాల్లో అనేక సమస్యలతో సతమతమవుతున్న రైతాంగాన్ని ఆదుకోవాలని రైతులు వేడుకొంటున్నారు.





# వారంలోగా ఇంకుడు గుంతల నిర్మాణాలు పూర్తి చేయాలి..

**- పది ఎకరాలకు ఒక ఫామ్ పాండ్ తప్పనిసరి..**
**- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితా త్వరితగతిన రూపొందించాలి...**
**- టెలి కాన్ఫరెన్స్ లో అధికారులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

**కొత్తగూడెం టౌన్, మే 6 – ప్రభాతవార్త:**




జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలు అన్నింటిలో ఇంకుడు గుంతల నిర్మాణాలు వారంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లాలో పురోగతిలో ఉన్న ఇంకుడు గుంతల నిర్మాణం, పామ్ పాండ్స్ నిర్మాణాలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాల పై అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఆర్డీవోలు, జిల్లా అధికారులు, తాసిల్దార్ లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, పంచాయతీ సెక్రటరీలు మరియు సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, పాఠశాలలు, వసతి గృహాలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలు తదితర అన్ని కార్యాలయాల్లో ఇంకుడు గుంతలు నిర్మాణాలు విస్తృతంగా చేపట్టాలన్నారు. ప్రతి ఎకరానికి ఐదు ఇంకుడు గుంతలు అర ఎకరానికి మూడు ఇంకుడు గుంతలు తప్పనిసరిగా ఉండే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. వచ్చేవారం నుండి వ్యవసాయ శాఖ అధికారులు జిల్లాలోని వ్యవసాయానికి యోగ్యమైన భూముల్లో నీటి కుంటల నిర్మాణానికి మార్కింగ్ పూర్తి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా మూడున్నర లక్షల ఎకరాల సాగు భూమి ఉన్నదని దానిలో పదో వంతు 34 వేల నీటి కుంటలు త్రవ్వకాలు చేపట్టాలని, 10 ఎకరాలకు ఒక నీటి కుంట తప్పనిసరిగా ఉండాల్సిందే అని కలెక్టర్ చెప్పారు. ఉపాధి హామీ సిబ్బంది మరియు వ్యవసాయ అధికారులు సమన్వయంతో నీటికుంటలకు మార్కింగ్ పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఉచితంగా నీటి కుంటల నిర్మాణం చేపడతామని రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం ద్వారా నీటి కుంటల ఆవశ్యకత పై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. నీటి గుంటలో నిర్మించడం ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని చేపల పెంపకం చేపట్టవచ్చుని తెలియజేయాలన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు ఉపాధి హామీ పథకం ద్వారా మునగ సాగు గురించి అవగాహన కల్పించాలన్నారు. మునగ సాగు చేసి విజయం సాధించిన రైతుల గురించి చెప్పాలన్నారు. జిల్లావ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితా రూపకల్పన ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు సంతకం చేసిన జాబితాను ప్రతిరోజు వార్డు, గ్రామ మరియు మండల స్థాయి నివేదికలను అందించాలన్నారు. పూర్తి అయిన జాబితాలను ఇన్చార్జి మంత్రి అనుమతి కొరకు ప్రతిరోజు పంపించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# హాస్టల్ వెల్ఫేర్ అధికారుల పోస్టుల భర్తీ ప్రక్రియ పూర్తి

**-గిరిజన సంక్షేమ శాఖ డిడి మణెమ్మ**

**భద్రాచలం, ప్రభాతవార్త :**



తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా హాస్టల్ వెల్ఫేర్ అధికారుల పోస్టులకు ఎంపిక చేయబడిన అభ్యర్థులకు కౌన్సిలింగ్ ద్వారా పాఠశాలలో, వసతి గృహాలలో భర్తీ చేయడం జరిగిందని గిరిజన సంక్షేమ శాఖ డిడి మణెమ్మ అన్నారు. మంగళవారం పిఎమ్ఆర్సి భవనంలోని సమావేశ మందిరంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లుగా ఎంపిక కాబడిన అభ్యర్థుల సర్టిఫికెట్లను అభ్యర్థుల వారీగా గత నెల 28న పరిశీలన చేసి గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ సెక్రటరీ కార్యాలయానికి పంపించడం జరిగిందని అన్నారు. వారి ఉత్తర్వుల ప్రకారము భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాలలో ఖాళీ ఉన్న 23 పోస్టులను ప్రత్యేకంగా బోర్డుపై డిస్ప్లే ద్వారా ప్రదర్శించి కౌన్సిలింగ్ ద్వారా ఆశ్రమ పాఠశాలలో, వసతి గృహాలను ఎంపిక చేయడం జరిగిందని, తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం నుండి అనుమతులు రాగానే ఎంపికైన అభ్యర్థులకు ఆర్డర్ కాపీలు ఇవ్వడం జరుగుతుందని అభ్యర్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంవో రమణయ్య, ఏటీడీవోలు అశోక్ కుమార్, డిడి ట్రైబల్ వెల్ఫేర్, పిఎమ్ఆర్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 14 మంది అసిస్టెంట్ ఇంజనీర్ లకు మండలాల కేటాయింపు

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-హౌజింగ్ శాఖ పరిధిలో నూతనంగా విధుల్లో చేరిన 14 మంది ఏఈ లు**



**ఖమ్మం, మే 6, ప్రభాత వార్త :**

హౌజింగ్ శాఖ బలోపేతం చేస్తూ ఔట్ సోర్సింగ్ పద్ధతిన ఖమ్మం జిల్లాకు ప్రభుత్వం కేటాయించిన 14 మంది అసిస్టెంట్ ఇంజనీర్ లకు మండలాల కేటాయింపు చేస్తూ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు తెలంగాణ స్టేట్ హౌజింగ్ కార్పొరేషన్ లిమిటెడ్, ఖమ్మం విభాగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం అసిస్టెంట్ ఇంజనీర్లను కేటాయించిందని కలెక్టర్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో నూతన ఏఇ లు కలెక్టర్ ని కలిశారు. ఈ సందర్భంగా కేటాయించిన విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ అన్నారు. కామేపల్లి మండలానికి డి. నగేష్, నేలకొండపల్లి మండలానికి వి. లింగా, రఘునాధపాలెం మండలానికి జి. పుష్ప, చింతకాని మండలానికి టి. సుప్రియ, తల్లాడ మండలానికి షేక్ అస్మా, ఏన్కూరు మండలానికి బి. స్నేహ, కల్లూరు మండలానికి ఎన్. సాయి పవన్, వేంసూరు మండలానికి ఎం. శ్రీనివాస్, ముదిగొండ మండలానికి బి. సతీష్, ఎర్రుపాలెం మండలానికి పి. గోపి, సత్తుపల్లి మండలానికి వి. పవన్ కళ్యాణ్, పెనుబల్లి మండలానికి వై. కమల్ ప్రసాద్, కూసుమంచి మండలానికి ఏ. రవి, తిరుమలాయపాలెం మండలానికి కే. మిథున్ కుమార్ అసిస్టెంట్ ఇంజనీర్లను కలెక్టర్ కేటాయించారు. అసిస్టెంట్ ఇంజనీర్లు సంబంధిత డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు వెంటనే రిపోర్ట్ చేయాలని, అసిస్టెంట్ ఇంజనీర్లకు ఇందిరమ్మ ఇళ్ల బాధ్యతలు అప్పగించాలని, వారి పనితీరు పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా హౌజింగ్ ఇఇ భూక్యా శ్రీనివాస్, డిఇ లు, తదితరులు ఉన్నారు.






## ఖమ్మం నగరంలో స్టాం వాటర్ డ్రైనేజ్ పూడికతీత పనులు

**-అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులను మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య పరిశీలన**

**ఖమ్మం కార్పొరేషన్ మే 6 ప్రభాత వా ర్త**



ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో రానున్న వర్షాకాలం దృష్ట్యా చేపట్టిన స్టాంవాటర్ డ్రైనేజ్ పూడికతీత పనులు, అలాగే అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనుల పురోగతిని మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగానికి చెందిన ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ..వర్షాకాలంలో నగర ప్రజలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా ఉండేందుకు, వరదనీరు పోవడానికి అవసరమైన చర్యలలో భాగంగా స్టాంవాటర్ డ్రైనేజ్ పూడికతీత పనులను చేపట్టినట్లు తెలిపారు. ఈ పనులను అత్యంత వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. అలాగే, నగర అభివృద్ధిలో ముఖ్యమైన భాగంగా కొనసాగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులు ఏ దశలో ఉన్నాయన్న అంశాన్ని కూడా కమిషనర్ సమీక్షించారు. పనుల నాణ్యతను పర్యవేక్షిస్తూ, నిర్ణీత సమయంలోపే పూర్తి చేయాల్సిన అవసరాన్ని ఆయన అధికారులు గుర్తుచేశారు. ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా, సురక్షితంగా, వర్షాకాలంలో ఖమ్మం వాసులకు అసౌకర్యం కలగకుండా ఉండాలని అన్నారు. కమిషనర్ వెంట మున్సిపల్ కార్పొరేషన్ ఈ ఈ రంజిత్ కుమార్, టౌన్ ప్లానింగ్ అధికారి వసుంధర, ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జూన్ 14 న జాతీయ లోక్ అదాలత్

**ఖమ్మం లీగల్, ప్రభాతవార్త :**

రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం చెక్కు భౌన్స్ కేసులకు సంబంధించి ప్రత్యేక లోక్ అదాలత్ జూన్ 9 నుండి జూన్ 14 వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయాసేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజగోపాల్ ఒక ప్రకటన లో తెలిపారు. అందులో బాగంగా ఈ నెల 5 నుండి 19 వరకు ముందస్తు లోక్ అదాలత్ ను జిల్లాలోని అన్ని కోర్టు లలో నిర్వహిస్తామన్నారు. కావున కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు . పై ప్రత్యేక లోక్ అదాలత్ లలో ఇరువర్గాలు కేసులలో ఉన్న ఏ వ్యక్తి కాని జిల్లా న్యాయాసేవాధికార సంస్థ ను వారు సంప్రదిస్తే అందుకు సంబంచిన కేసు వివరాలు తెలుసు కుంటారన్నారు. వారి కేసు ఏ కోర్టులో ఉన్న జిల్లా సేవాధికార సంస్థకు తెప్పించుకొని ఆ కేసులో ఉన్న ఇరు వర్గాల వారిని జిల్లా న్యాయాధికార సంస్థ కు పిలిపించి ఇరువర్గాల సమక్షంలో గాని న్యాయవాదుల సమక్షంలో గాని లేదా మధ్యవర్తిత్వం నిర్వహించి వారికి ఆమోదయోగ్యమైన పరిష్కారము కనుగొనేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. ఇరువురి సమక్షంలో రాజీ వివరాలను రాతపూర్వకంగా రాసి ఇరు వర్గాలకి అవార్డు రూపం లో కేసు పూర్తయినట్టుగా అవార్డు కాపీని తక్షణమే అందజేసేందుకు జిల్లా నాయ సేవాధికార సంస్థ కృషి చేస్తుందన్నారు. కావున చెక్కు భౌన్స్ కేసుల ప్రత్యేక లోక్ అదాలత్ అన్ని పైన సూచించిన తేదిలలో సద్వినియోగం చేసుకోవాలని కక్షిదారులకు విజ్ఞప్తి చేశారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా లోని అన్ని కోర్టుల లో జూన్ 14 న జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయసేవాధికార సంస్థ, చైర్యన్ జి. రాజగోపాల్ తెలిపారు. రాజీ పడదగిన అన్ని సివిల్, క్రిమినల్, మోటార్ ప్రమాదాలు బ్యాంక్ రికవరి, వివాహ సంబంధ కేసులను పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

## బాధిత కుటుంబానికి భద్రత ఎక్స్ గ్రేషియా

**-పోలీస్ కమిషనర్ సునీల్ దత్ భరోసా**

**క్రైమ్ ఖమ్మం మే 6 ప్రభాతవార్త :**



ఖమ్మం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సెక్షన్ పర్యవేక్షకులుగా విధులు నిర్వహిస్తూ ఇటీవల మృతి చెందిన మహమ్మద్ హనీఫ్ కుటుంబ సభ్యులు మంగళవారం జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తును ఆశ్రయించారు, ప్రభుత్వపరంగా బాధిత కుటుంబానికి మంజూరైన రూ14,98,610 లక్షల చెక్కును ఆయన స్వయంగా అందజేశారు, ఈ సందర్భంగా వారి కుటుంబానికి పలు సూచనలు చేస్తూ పోలీస్ శాఖ పరంగా ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తామన్నారు, ఇలాంటి విషయాల్లో పోలీస్ అధికారులు అందుబాటులో ఉంటూ వారి కుటుంబాలను అన్ని విధాల ఆదు కోవడం జరుగుతుందని భరోసా కల్పించారు.

## వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా కరుణాకర్

**క్రైమ్ ఖమ్మం మే 6 ప్రభాతవార్త :**



ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వన్ టౌన్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా తాటిపాముల కరుణాకర్ ను నియమిస్తూ తెలంగాణ మల్టీ జోన్ 1 ఐజిపి ఎస్ చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు, 2009 బ్యాచ్ కి చెందిన కరుణాకర్ తొలుతభద్రాద్రి కొత్తగూడెం జిల్లా వేలేరుపాడులో సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించారు, అక్కడనుండి వి ఎం బంజర్, కూసుమంచి, ఖమ్మం వన్ టౌన్, ముదిగొండ, టాస్క్ ఫోర్స్ ఖమ్మంలో పని చేశారు, ఆ తర్వాత పదోన్నతపై ఖమ్మం సిసిఎస్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి, అక్కడ నుంచి ఖమ్మం జిల్లా సత్తుపల్లి రూరల్, సత్తుపల్లి టౌన్ లో పనిచేశారు, తిరిగి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏడూళ్ల బయ్యారం, అశ్వరావుపేట సర్కిల్లో విధులు నిర్వహించారు, తన పదహారేళ్ల సర్వీసులో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పని చేసిన కరుణాకర్ ప్రభాత వార్త తో మాట్లాడుతూ ఈనెల 8వ తేదీన బాధ్యతలు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.

## త్రీ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా మోహన్ బాబు

**క్రైమ్ ఖమ్మం మే 6 ప్రభాత వార్త :**




ఖమ్మం నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలోని త్రీ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా జిల్లెల్ల మాల మోహన్ బాబు నియమితులయ్యారు, మంగళవారం తెలంగాణ మల్టీ జోన్ ఐ జి పి ఎస్ చంద్రశేఖర్ రెడ్డి ఈ మేరకు జారీ చేసిన ఉత్తర్వులో పేర్కొన్నారు, ఖమ్మం ట్రాఫిక్ లో విధులు నిర్వహిస్తున్న మోహన్ బాబుకు త్రీటౌన్ లో పోస్టింగ్ లభించింది, పిఎస్ఐ గా అదిలాబాద్ జిల్లా బెజ్జూరు, సబ్ ఇన్స్పెక్టర్గా దండేపల్లి, కుంట్లలో పని చేశారు, అక్కడనుండి మహబూబాద్ మహిళా పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించారు, ఆ తర్వాత వరంగల్ జిల్లా దామెర, సిద్దిపేట జిల్లా చేర్యాల, అక్కడ నుంచి వరంగల్ లోని స్టేషన్ ఘన్పూర్ లో పనిచేశారు, పదోన్నతపై సర్కిల్ ఇన్స్పెక్టర్ గా రెండేళ్ల పాటు ఎస్ఐబిగా కొనసాగారు, అనంతరం ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణ సీఐగా, అక్కడనుండి ఖమ్మం ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా కొనసాగారు, బదిలీల్లో భాగంగా మోహన్ బాబుకు త్రీ టౌన్ బాధ్యతలు అప్పగించారు, ఈనెల 8వ తేదీన బాధ్యతలు స్వీకరించి అవకాశం ఉందని ఆయన ప్రభాతవార్త మాట్లాడుతూ తెలిపారు.

## ఖమ్మంలో అబ్బుర పరుస్తున్న కాశ్మీర్ అందాలు

**-జలకన్యలు ఎగ్జిబిషన్**

**ఖమ్మం కల్చరల్, మే6 ప్రభాతవార్త:**



ఖమ్మం ఎస్సార్ అండ్ బిజీ ఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో కాశ్మీర్ అందాలు, జలకన్యలు ఎగ్జిబిషన్ ను కార్పొరేటర్లు కమర్థపు మురళి, చావా నారాయణరావు లు ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్లో కాశ్మీర్ లోయ మనోహర దృశ్యాలు, ఆపిల్ చెట్ల సోయగా లు మంచు పర్వతాలు అబ్బురపరిచేలా కాశ్మీర్ అందచందాలను కళ్ళ ముందు ఉంచే సెట్టింగ్ అందరినీ అబ్బుర పరుస్తున్నది. వాటర్ టన్నెలలో జలకన్యలు ఈదుతూ ప్రత్యక్షంగా అందరిని పలకరించడం మరొక ప్రత్యేక విశేషంగా ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా అతిధులు మాట్లాడుతూ వేసవి సెలవుల్లో వినోదాన్ని పంచేందుకు ఖమ్మంలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరికీ వినోదాన్ని పంచే యంత్రాలతో ఆహ్లాదం, ఆనందం కలుగుతుంది అన్నారు. ఎగ్జిబిషన్ నిర్వాకులు బాలు మాట్లాడుతూ 30 రోజులపాటు ఈ ఎగ్జిబిషన్ ను నిర్వహిస్తున్నామని, ఈ ఎగ్జిబిషన్లో అతిపెద్ద రంగులరాట్నం, కొలంబస్, చిన్నారులకు పలు ఆహ్లాదకరయంత్రాలు అందుబాటులో ఉంచామని ప్రజలు ఈ ఎగ్జిబిషన్ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఖమ్మంలో తొలిసారిగా కాశ్మీర్ అంద చందాలు , జలకన్యలతో భారీ సెట్టింగ్ ను ఏర్పాటు చేయడం ప్రత్యేకతను సంతరించుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిబిషన్ నిర్వాహకులు బాలు, అప్పి రెడ్డి, వాసు, మహేష్, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## 41వ డివిజన్లో అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

**ఖమ్మం కార్పొరేషన్ మే 6 ప్రభాత వా ర్త**



ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అంగనవాడి కేం ద్రాన్ని సందర్శిం చారు మంగళవారం అకస్మాత్తుగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అంగనవాడి కేంద్రంలోని వసతులు, పిల్లల హాజరు, పోషకాహారం, విద్యా, ఆరోగ్య పరికరాల పరిస్థితులను సమీక్షించారు. కమిషనర్ అంగనవాడి టీచర్తో మాట్లాడారు. కేంద్రానికి ఇంకా ఏవైనా అవసరాలు ఉన్నాయా? వసతుల కావాలా? అనేది అడిగి తెలుసుకున్నారు. టీచర్ పేర్కొన్న అవసరాలను పరిశీలించిన కమిషనర్, రెండు రోజుల లోపులో అవసరమైన వస్తువులను అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా రిజిస్టర్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కర్ణాటి కృష్ణ పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపి వేయాలి

**- మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరపాలి**

**- ఈ నెల 12న సదస్సు, భారీ శాంతి ర్యాలీ**

**- మణుగూరు మండల అఖిలపక్ష రాజకీయపార్టీల ప్రజా సంఘాల నాయకులు**



**మణుగూరు, ప్రభాతవార్త, మే 06 :**

ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ఆదివాసిల ప్రాణాలను తీస్తుందని తక్షణమే ఆపరేషన్ కగార్‌ను నిలపివేసి మావోస్టులతో శాంతి చర్చలు జరపాలని పినపాక నియోజకవర్గ అఖిలపక్ష రాజకీయపార్టీల, ప్రజా సంఘాల, కుల సంఘాల, విద్యార్ధి సంఘాల నాయకులు అన్నారు. మంగళవారం మణుగూరు పట్టణంలోని వేణు రెస్టారెంట్ ఫంక్షన్ హాల్ నందు ప్రత్యేక సమావేశం నిర్వహించి అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ-ఛత్తీస్‌గడ్ సరిహద్దుల్లోని కర్రెగుట్ట అడవుల్లో ఆపరేషన్ కగార్ పేరుతో అమాయకకులైన ఆదివాసీలను చంపడం దారుణమని, ఆపరేషన్ కగార్ పేరుతో సాగిస్తున్న నరమేధాన్ని నిలిపివేయాలని అన్నారు. బేషరత్‌గా మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని అన్నారు. సుమారు 30 వేల మంది సైనికులు 6 గ్రూప్‌లుగా ఏర్పడి వాజేడు, వెంకటాపురం తదితర ప్రాంతాల్లో హెలికాప్టర్లు, డ్రోన్‌ల సహాయంతో అడవులను జల్లెడపడుతూ అమాయకులైన ఆదివాసీలను మావోయిస్టుల పేరుతో కాల్చి చంపడం దుర్మార్గమైన చర్య అన్నారు. శాంతి చర్చలకు సానుకూలమైన పరిస్థితి కొరకు కాల్పుల విరమణను ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈనెల 12న పినపాక నియోజకవర్గంలోని మణుగూరు నందు మధ్యాహ్నం 4 గంటల నుంచి 5 గంటల వరకు కిన్నెర కల్యాణ మండపంలో సదస్సు అనంతరం 6 గంటలకు ఆదివాసీ, ఇతర ప్రజా సంఘాలతో కలిసి భారీ శాంతి ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆదివాసీ ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వం బీభత్సం సృష్టిస్తుందని, కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోడి, అమిత్‌షాలు ఆదివాసీల ప్రాణాలు బలితీసుకుంటున్నారని అన్నారు. రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కును కాపాడాలని అన్నారు. బీజేపీ పాశవిక చర్యలు తీవ్రంగా ఖండిస్తున్నట్లు వారు తెలిపారు. అడవుల్లో సైనికుల నిర్బంధాల నడుమ ఆదివాసీ గిరిజనులు ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకుని జీవిస్తున్నారని, కనీసం వారికి త్రాగడానికి నీరులేదని, నిత్యవసరాలకు సంతకు వెళ్లే పరిస్థితి లేదన్నారు. ఆదివాసీల హక్కులను కాలరాయవద్దన్నారు. కర్రెగుట్టలో జరుగుతున్న నరమేధం ముమ్మాటికి మానవ హక్కుల ఉల్లంఘనే అన్నారు. రాజ్యాంగంకు వ్యతిరేకంగా బార్డర్ సైన్యాలను, ఇతర బలగాలను దండ కారణ్యం నుండి ఉపసంహరించుకోవాలని అన్నారు. కార్పోరేటర్ల నుండి ఖనిజాలనుకు పర్యావరణానికి రక్షణ కల్పించాలన్నారు. అక్కడ నుంచి వెంటనే పోలీస్‌ల క్యాంప్ ఎత్తివేసి ఆదివాసీల అభివృద్ధి కోసం మావోలతో శాంతి చర్చలు జరపాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పినపాక నియోజకవర్గ అఖలపక్ష రాజకీయ పార్టీల, ప్రజా సంఘాలు, కుల సంఘాల, విద్యార్ధి సంఘాల నాయకులు బొల్లోజు అయోధ్యాచారి, నెల్లూరి నాగేశ్వరరావు, ఏనుగు చంద్రం, రూపిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, సరెడ్డి పుల్లా రెడ్డి, సువర్ణపాక నాగేవ్వరరావు, వజ్జా జ్యోతి బస్, ఎండీ ఇమామ్, సీరాజ్, నూరుద్దీన్, మున్నా లక్ష్మీకుమారి, దుర్గ్యాల సుధాకర్, సత్రపల్లి సాంబశివరావు, జక్కుల రాజబాబు, కొమరం గణేష్, సొందే కుటుంబరావు, కోర్సం రామకృష్ణ, కొడిశాల రాములు, నైనారపు నాగేశ్వరరావు, వేర్పుల నరేష్, రాయల భిక్షం, ఎడారి రమేష్, సర్వర్, పత్తిపాటి నాగేశ్వరరావు, గడ్డం మనోహర చారి, వేల్పుల మల్లిఖార్జున్ వంగర సతీస్ పాండవుల భిక్షం, తోట రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**అశ్వాపురం, ప్రభాతవార్త, మే 06:**

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జన్మదినం సందర్భంగా మంగళవారం అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అశ్వాపురంలోని ఓరుగంటి వీరయ్య భవన్ నందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తి,స్వావాభిమనుడు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అని వారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని వారు వారి కుటుంబాలు సకల సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని మనస్పూర్తిగా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు నాయకులు,మండల ప్రజలు తరఫునుంచి కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలి

**- భద్రత ప్రధాన ధ్యేయం**

**- మణుగూరు సబ్ డివిజన్ భద్రత వారోత్సవాల్లో ఎస్ఈ జి. మహేందర్**




**మణుగూరు, ప్రభాతవార్త, మే 06 :**

ప్రతి ఒక్కరూ విధి నిర్వహణలో జాగ్రత్తగా ఉండాలని ఎస్ఈ జి. మహేందర్ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు మండలం గుట్టమల్లారం లోని హనుమాన్ ఫంక్షన్ హాల్ నందు మణుగూరు సబ్ డివిజన్ భద్రత వారోత్సవాల్లో భాగంగా విద్యుత్ ప్రమాణాలు, విద్యుత్ భద్రత ప్రమాణాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ముఖ్యంగా విద్యుత్ ఉద్యోగులు ఎల్‌సీ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. గ్రామాణ ప్రాంతాల్లో పనిచేసే సిబ్బంది రైతులకు నాణ్యమైన విద్యుత్ పరికరాలు వాడాలని అవగాహన కల్పించాలన్నారు. అనంతరం భద్రతా వారోత్సవాల ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించి ప్రమాదాల నివారణకు ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత మణుగూరు సెక్షన్ సిబ్బంది గతంలో అశ్వాపురంలో జరిగిన యదార్ధ యాక్సిడెంట్ సంఘటనను నాటకరూపంలో ప్రదర్శించారు. మణుగూరు ఏరియా ప్రభుత్వ ఆస్పత్రి డాక్టర్ సాయి మోహన్ యాదవ్ సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం డీఈ కే.జీవన్‌కుమార్, డీఈ(టీ) ఎన్.కృష్ణ, మణుగూరు ఇన్‌చార్జి ఏడీఈ బి.ఉమారావు, ఏఈలు, సబ్ ఇంజనీర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా నివసిస్తున్న విదేశీ రోహింగ్యలను వెంటనే పంపించాలి

**- బిజెపి మండల అధ్యక్షుడు ధూళిపూడి**




**పినపాక ప్రభాతవార్త, మే 06 :**

మండల పరిధిలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్,బంగ్లాదేశ్, మయన్మార్ రోహింగ్యా ముస్లింలను గుర్తించి వారిని వెంటనే వారి దేశాలకు పంపించే చర్యలు తీసుకోవాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం డిప్యూటీ తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం మండల అధ్యక్షుడు ధూళిపూడి శివ ప్రసాద్ మాట్లాడుతూ ఏప్రిల్ లో పహల్గాంలో జరిగిన మారణకాండ పై ప్రత్యేక దృష్టి సారించి కేంద్ర ప్రభుత్వం ముఖ్యంగా పాకిస్తాన్,బంగ్లాదేశ్, మయన్మార్ రోహింగ్య ముస్లింలను దేశం నుంచి వచ్చిన వారిని గుర్తించి వారి దేశాలకు వెళ్లవలసిందిగా ఆదేశించినట్లు తెలిపారు.అటువంటి వారు ఎవరైనా మండలంలో నివసించి ఉన్నట్లయితే భవిష్యత్తులో సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున అధికారులు వెంటనే స్పందించి అటువంటి వారిని గుర్తించి వారి దేశాలకు పంపించాలని బిజెపి పార్టీ తరఫున కోరుతున్నట్లు తెలిపారు.

# పినపాక ఎమ్మెల్యేను కలిసిన సింగరేణి జీఎం రామచందర్

**మణుగూరు, ప్రభాతవార్త, మే06 :**



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును ఏరియా జీఎం దుర్గం రామచందర్ కలిసి పుష్పగుచ్ఛం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, సీనీయర్ ఎస్టేట్ అధికారి బాబుల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పినపాక ఎమ్మెల్యే పాయం ప్రత్యేక పూజలు

**మణుగూరు, ప్రభాతవార్త, మే06 :**



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మంగళవారం మణుగూరు పీవీకాలనీ క్రాస్‌రోడ్డులోని హనుమాన్ టెంపుల్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత అర్చకులు వేదమంత్రాలతో ఎమ్మెల్యే పాయంకు స్వాగతం పలికి స్వామివారిని దర్శించుకున్న తర్వాత ఆశీర్వధించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు శివసైదులు, మహిళా మండల అధ్యక్షురాలు సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# రాయల విగ్రహావిష్కరణకు పది వేల మంది హాజరు కావాలి

**- 9న కేటీఆర్ రాక..**

**- రాజకీయ కోణంతో శేషగిరిరావుకు తగ్గట్లు ఏర్పాట్లు చేయండి**

**- ఎమ్మెల్సీ తాతా మధు**

**తల్లాడ, మే 06, ప్రభాతవార్త :**



రాజకీయ కోణంతో జరుగుతున్న దివంగత మాజీ డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు విగ్రహావిష్కరణ కార్యక్రమం శేషగిరిరావు రాజకీయాలకు తగ్గట్టుగా నాయకులు జన సమీకరణ చేయాలని ఎమ్మెల్సి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూధన్ కోరారు. మంగళవారం మిట్టపల్లిలో శేషగిరిరావు గృహంలో జరిగిన మండల పార్టీ సమావేశం మండల అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో శేషగిరిరావు అంటే తెలియని నాయకులు లేరని, దివంగత ఎన్టీ రామారావు సమక్షంలో టిడిపిలో చేరిన శేషగిరిరావు తల్లాడకు తొలి ఎంపిపిగా ప్రాతినిధ్యం వహించారని గుర్తు చేశారు. అయితే శేషగిరిరావు విగ్రహావిష్కరణ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని కార్యక్రమానికి ఆరోగ్యం సహకరించకపోయినా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో మాట్లాడి ఈ నెల 9వ తేదీన విగ్రహావిష్కరణకు ఏర్పాటు ్ల చేశారని, మండలంలోని ప్రతి నాయకుడు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని జన సమీకరణ చేసి, సత్తుపల్లిలో బీఆర్ఎస్‌కు గుర్తింపును తీసుకొచ్చేలా సమీకరణ చేయాలని కోరారు. మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వరరావు మాట్లాడుతూ శేషగిరిరావు జిల్లాలో మధిర, సత్తుపల్లి నియోజకవర్గాలతో సత్స బంధాలు ఉన్నాయని, చివరి వరకు తనతో కలిసి పనిచేశారని ఆయనతో లబ్ది పొందిన వారే అధికారంలో ఉన్నారని, కేటీఆర్ సమక్షంలో శేషగిరిరావు విగ్రహావిష్కరణ కు రావడం శుభపరిణామం అని కార్యక్రమానికి తగ్గట్టు ప్రజలు విరివిగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, దొడ్డా శ్రీను, డి. వెంకటలాల్, మువ్వా మురళిధరరావు, దిరిశాల దాసూరావు,కేతినేని చలపతిరావు, వనిగండ్ల అశోక్, షేక్ ఈసుబ్,రాయల శేషగిరిరావు తనయులు రఘునందన్, రాయల రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను కూడా ఏర్పాటు చేయించిన ఘనత శేషగిరిరావుకే దక్కుతుంది....

**- మాజీ ఎమ్మెల్యే సండ్ర**

డిసిఎంఎస్ ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను కూడా ఏర్పాటు చేయించిన ఘనత శేషగిరిరావుకే దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కొనియాడారు. మంగళవారం ఆయన ఎమ్మెల్సీ మధు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు తో కలిసి విలేకర్లతో మాట్లాడుతూ ఆంగ్ల భాషపై పట్టు కలిగి అనర్గళంగా మాట్లాడుతూ ప్రజాప్రతినిధిగా తొలిసారి ఎంపిపిగా ఎన్నికై పదవికే వన్నె తెచ్చారని గుర్తు చేశారు. శేషగిరిరావుకు అన్ని రాజకీయ పార్టీలతో సత్స ంబంధాలున్నాయని ఆ నేపథ్యంలోనే ఆయన విగ్రహావిష్కరణకు కేటీఆర్‌ను ఆహ్వానించడం జరిగిందని, ఎన్టీఆర్ ఆశీస్సు లతోనే టిడిపి గుర్తింపు తీసుకువచ్చారని, ఈ సందర్భంగా ఈ నెల 9వ తేదీన మిట్టపల్లి లో జరిగే కార్యక్రమానికి కేటీఆర్‌తో పాటు వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథిరెడ్డి, నామా నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు హాజరు కానున్నారని, గ్రామాల్లో కమిటీలు వేసుకుని జనసమీకరణపై ప్రత్యేక చొరవ చూపాలని కోరారు.

## హెలీప్యాడ్ స్థలం పరిశీలన...

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 9వ తేదీన రానుండటంతో హెలిప్యాడ్ స్థలాన్ని ఎమ్మెల్సి తాతా మధు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కొండబాల కోటేశ్వరరావులు పరిశీలించారు. ఆ రోజు ఉచిత భోజన సౌకర్యం కూడా ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాళ్ళూరి జీవన్, రాయల శేషగిరిరావు తనయులు రఘునందన్, రాయల రేవంత్, నాయుడు శ్రీనివాసరావు, లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.



# ఆషాడై కార్యక్రమంలో భాగంగా టీబీ వ్యాధిపై అవగాహన

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

భద్రాచలంలో ఐటిడిఏ ప్రాంగణంలోని డిప్యూటీ డిఎంహెచ్ఓ కార్యాలయంలో జరిగిన ఆషాడై కార్యక్రమంలో భాగంగా టిబి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పుల్లారెడ్డి ఆధ్వర్యంలో ఆశా వర్కర్లకు, ఏఎన్ఎం, ఫ్రంట్ లైన్ వర్కర్స్‌కు క్షయ వ్యాధి అవగాహన, ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఫ్రంట్ లైన్ వర్కర్స్ కి సీవై టీబీ,ఎక్స్ -రే పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డా.పుల్లారెడ్డి క్షయ వ్యాధి లక్షణాలు గురించి వివరించారు. రెండు వారాల నుంచి దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం బరువు తగ్గడం, రాత్రిళ్లు చెమటలు పట్టడం, దగ్గినప్పుడు తెమడ లో రక్తం పడటం వంటివి ఉన్నట్లయితే దగ్గరలోని హాస్పటల్‌కు వెళ్లి తెమడ పరీక్ష, ఎక్స్ -రే పరీక్ష ద్వారా టీబీ నిర్ధారణ అయితే ఆరు నెలలు క్రమం తప్పకుండా మందులు వాడితే క్షయ వ్యాధిని పూర్తిగా నివారించవచ్చునని, క్షయ వ్యాధి గ్రస్తుడు మందులు వాడుతున్న అంత కాలం నెల నెల రూ.1000 పోషణ భత్యం నిమిత్తం నిక్షయ పోషణ యోజన పథకం ద్వారా ఇవ్వడం జరుగుతుందని, క్షయ వ్యాధి అనుమానితులకు జిల్లా కలెక్టర్ సహకారంతో అందింపబడిన ఏఐ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనుసంధానం కలిగిన హ్యాండ్ హోల్డ్ ఎక్సే పరికరము ద్వారా చాతి పరీక్ష చేసి వారి వద్ద నుండి తెమడ శాంపిల్స్ సేకరించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పావని రెడ్డి, మెడికల్ ఆఫీసర్ జిల్లా టిబి కేంద్రం భద్రాచలం సిబ్బంది, ఎన్‌టీఈపీ కీ స్టాఫ్, ఏసీఎఫ్ కో.ఆర్డినేటర్ టీబీ అలెర్ట్ ఇండియా ఎన్‌జీవో వెంకటేశ్వర్లు, ఎక్స్ రే టెక్నిషియన్ చిర్ర సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పాయం పుట్టినరోజు వేడుకలు

**బూర్గంపహాడ్, మే 7 ,ప్రభాతవార్త:**

బూర్గం పహాడ్ మండలం సారపాక ప్రధాన కూడలిలో పార్టీ మండల అధ్యక్షుడు దుగ్గంపూడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు .అనంతరం బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల లో రోగులకు పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరోగ్య విషయాలు తెలుసుకుని వైద్యసిబ్బందితో అనారోగ్యంతో వచ్చిన రోగులకు వైద్యసేవలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని సూచన చేశారు. రోగులకు ఎప్పుడు వైద్యులు అందుబాటులో ఉండాలని తెలిపారు. పరీక్షలు నిర్వహించే ల్యాబ్‌ను పరిశీలించారు . ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షులు మహిముద్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిజ్జం వెంకటేశ్వర రెడ్డి , బూర్గంపహాడ్ పట్టణ



అధ్యక్షులు మందా నాగరాజు , సారపాక టౌన్ ప్రెసిడెంట్ ఎల్లంకి రామకృష్ణ, మోతే అధ్యక్షుడు గుది కృష్ణ, పత్తి మోతీరు, శేషి రెడ్డి, పాలం లక్ష్మిరెడ్డి, కాటం వెంకటరామిరెడ్డి, ప్రభాకర్, డాక్టర్ లాలయ్య, రాంబాబు, చికెన్ కృష్ణ, ఉండేటి వెంకన్న, తాళ్లూరు జగదీశ్వరరావు, బేబీ రాణి, గార్లపాటి శంకర్, గంట సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

# చొరబాటుదారులను గుర్తించి బయటకు పంపించండి

**ఇల్లెందు అర్బన్, మే 6, ప్రభాతవార్త:**



అక్రమ చొరబాటుదారులను గుర్తించి వెంటనే బయటికి పంపించాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆదేశంతో మంగళవారం ఇల్లందు పట్టణ బీజేపీ కమిటీ ఆధ్వర్యంలో ఇల్లందు పట్టణ, పరిసర ప్రాంతాల్లో ఎవరైనా పాకిస్తానీయులు, బంగ్లాదేశీయులు, రోహింగ్యాలు, అక్రమ చొరబాటుదారులు ఉన్నారా, అని పరిశీలించి వారిని తిప్పి పంపాలని కేంద్రం ఆదేశించినందున అట్టి కార్యక్రమాన్ని చేపట్టలని కోరుతూ స్థానిక తహసీల్దార్ కి వినతిపత్రం అందజేశారు. ఇల్లందు పట్టణ అధ్యక్షురాలు సుచిత్ర పాసి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మావునూరి మాధవ్, శాసనాల రామయ్య, జిల్లా అధికార ప్రతినిధి దోమల మహేశ్వర్, మహిళా మోర్చ నాయకురాలు పెద్దబోయిన సునీత, జార్పుల రాం చందర్, ,శివకుమార్ ఖండేల్ వాల్, రేవల్ల నాగరాజు, సూర్యవంశి శుక్లాల్, రాజ్ కుమార్ పాసి, నరసింహారెడ్డి, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాపంథా పోరాట ఫలితమే కొత్త బస్సులు

**ఇల్లెందు అర్బన్, మే 6, ప్రభాతవార్త:**

ఇల్లందు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా అనుబంధ సంఘాల పోరాట ఫలితంగానే ప్రతి డిపోకు రెండు బస్సు లు వచ్చాయన్నారు ఈరోజు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఇల్లందు పట్టణ కమిటీ ముఖ్యుల సమావేశం చంద్ర కృష్ణమూర్తి మెమోరియల్ ట్రస్ట్ భవనంలో పట్టణ కార్యదర్శి పాయం వెంకన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ.. సభ్యులు చంద్ర అరు ణ టియుసిఐ ఐభద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి గారు ఉచిత బస్ ప్రవేశపెట్టిన తర్వాత బస్సు లు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయేలా సిపిఐ ఎంఎల్, మాస్ లైన్ రాష్ట్రకమిటీ, బస్సు డిపోల ముందు ఆందోళనలకు పిలుపునిచ్చింది ఈ పిలుపు భాగంగా, బస్సు డిపోల ముందు అనేకసార్లు ఆందోళన ఫలితంగానే ఇల్లందు బస్సు డిపోకు రెండు బస్సు లు కేటాయించడం అభినందించదగ్గ విషయమేనని వారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంకా మారుమూల ప్రాంతాలైన ఇల్లెందు నియోజక వర్గంలోని రొంపేడు మిట్టపల్లి ధర్మారం మసి వాగు మాణిక్యారం కొమరారం నుండి ఇల్లందు బస్సు వేయాల్సి నటువంటి అవసరం ఉన్నది. టేకులపల్లి మండలంలోని బోడు కారేపల్లి మండలంలోని మాణిక్యరం చీమలపాడు మాదారం వరంగల్ భూపాలపల్లి హైదరాబాద్ ఈ రూట్ లలో ప్రయాణికులకు సరిపడా బస్సు లను నడపాలనీ కోరారు. బస్టాండ్ లో డీజిల్ బంక్ మంజూరు కావడం సంతోషదాయకమని వెంటనే దాని వినియోగంలోకి తెచ్చే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ నాయకులు వేముల గురునాథం పిల్లి మల్లేష్ టియుసిఐ ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు హమాలీ యూనియన్ నాయకులు నరేష్ పాల్గొన్నారు



# మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**అశ్వారావుపేట రూరల్, మే 6 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మంగళవారం అశ్వారావుపేటతో పాటు మండలంలోని కన్నాయిగూడెం గ్రామాలలో పర్యటించారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ మాట్లాడుతూ అశ్వారావుపేటలోని పేటమాలపల్లిలో సర్వేనెంబర్ 911, కన్నాయిగూడెం గ్రామ పరిధి సర్వేనెంబర్ 152లకు సంబంధించి అటవీ, రెవెన్యూ శాఖల జాయింట్ సర్వే పూర్తయినదని, ఇట్టి జాయింట్ సర్వేలో అటవీ, రెవెన్యూ భూములలో వచ్చిన సమస్యలను అటవీ అధికారులతో చర్చించి సమస్యలను నివృత్తి చేసి అర్హులైన రైతులందరికి భూభారతి చట్టం 2025 ప్రకారం నూతన పట్టాదార్ పాస్‌పుస్తకాలు జారీ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం గోగులపూడి గ్రామంలో వెదురు బొమ్మలు చేయు కళాకారులను కలిసి వారికి ఆర్థికంగా వెసులుబాటు కల్పించుటకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి వారిని అభివృద్ధి పథంలో తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. అనంతరం కలెక్టర్ గుబ్బలమంగమ్మ ఆలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణప్రసాద్, ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## బిజెపి ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతి

**అశ్వారావుపేట రూరల్, మే 6 ప్రభాతవార్త:**



అశ్వారావుపేట మండల వ్యాప్తంగా అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్, మయన్మార్ రోహింగ్య ముస్లిం వారిని గుర్తించి, వారిని వెంటనే వారి స్వదేశాలకు పంపించాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహసీల్దార్ కు అశ్వారావుపేట మండల భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ గత నెల ఏప్రిల్ లో పహల్‌గావ్‌లో భారతీయులపై జరిగిన మారణకాండ పై ప్రత్యేక దృష్టి సారించిన కేంద్ర ప్రభుత్వం ముఖ్యంగా పాకిస్తాన్, బంగ్లాదేశ్, మయన్మార్ రోహింగ్య ముస్లింలను దేశం నుండి వారి స్వదేశాలకు వెళ్లవలసినదిగా ఆదేశించింది. అటువంటి వారెవరైనా మండలంలో నివసించి ఉన్నట్లయితే భవిష్యత్తులో సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున వెంటనే స్పందించి అటువంటి వారిని స్వదేశాలకు పంపించాలని బిజెపి నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మెట్ట వెంకటేష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎస్‌విటి కొండ, సీనియర్ నాయకులు సొలస పుష్కర్, నూనె హనుమంతరావు, కాకి రాము, రాయుడు ఆంజనేయులు, మెట్ట రాజేష్, కనెనవరపు రాజేష్, మద్దాల దేవి, పాలడుగుల ప్రవీణ్, దూపకుంట్ల నరేష్, బుడిపుటి శ్రీను, శీమకుర్తి తాతా శ్రీనివాసరావు, సుబ్బారావు, యశోద కళ్యాణ్, మేడవరపు కృష్ణ చైతన్య, గంగిశెట్టి శ్రీకాంత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వేసవి శిక్షణా శిబిరాన్ని సందర్శించిన ఎంఇఓ

**అశ్వారావుపేట టౌన్, మే 6 ప్రభాతవార్త:**



అశ్వారావుపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకోసం నిర్వహిస్తున్న ఉచిత వేసవి శిక్షణా శిబిరాన్ని మండల విద్యాధికారి ప్రసాదరావు మంగళవారం సందర్శించారు. విద్యార్థులకు అందించే శిక్షణను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ వేసవి శిబిరాన్ని వినియోగించు కోవాలని, ఇతర గ్రామాలలో గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఎవరైనా శెలవులకు వచ్చి ఉన్నట్లయితే ఈ వేసవి శిబిరాన్ని వినియోగించుకోవచ్చునని అన్నారు. ఈ శిబిరంలో ఆటలు నేర్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయు రాలు పిహరిత, ఉపాధ్యాయులు కిషోర్, పుల్లయ్య, వెంకటేశ్వర్లు, పిఇటి రాజు, సిఆర్‌పి ప్రభాకరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ భద్రత ప్రమాణాలపై అవగాహన సదస్సు

**అశ్వారావుపేట అర్బన్, మే 6 ప్రభాతవార్త:**



విద్యుత్ భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని అశ్వారావుపేట సబ్ డివిజన్ పరిధిలో సిబ్బందికి మంగళవారం విద్యుత్ ప్రమాదాల నివారణకు పాటించవలసిన భద్రతా ప్రమాణాల మీద అవగాహనా సదస్సు నిర్వహించారు. స్థానిక రైతువేదికలో ఎడి వెంకటరత్నం అధ్యక్షతన నిర్వహించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిఈ టెక్నికల్ ఎన్ కృష్ణ, పాల్వంచ డివిజనల్ ఇంజనీర్ పివిఎస్‌ఎస్ నందయ్య హాజరై విద్యుత్ ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించాల్సిన భద్రత ప్రమాణాలను వివరించారు. అనంతరం అశ్వారావుపేట ఏరియా ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ విజయ్ కుమార్ విద్యుత్ ప్రమాదానికి గురైన సందర్భాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ముఖ్యంగా సిపిఆర్ పైన అవగాహన కల్పించారు. సభలో ప్రసంగించిన అధికారులు విద్యుత్ సిబ్బంది ఎల్‌సి లు ఎస్పీడీసీఎల్ ఆప్ ద్వారా మాత్రమే తీసుకోవాలని, ఎర్త్ డిశ్చార్జ్ రాడ్స్ తప్పకుండా ఉపయోగించాలని, అన్ని రకాలుగా లైన్లో విద్యుత్ లేదు అని నిర్ధారించిన తర్వాతనే మరమ్మతులు చేసి విద్యుత్ ప్రమాదాలు నివారించాలని సిబ్బందికి తెలిపారు. ఈ భద్రతా వారోత్సవ సభకు అశ్వారావుపేట ఏఈ జి రవి, దమ్మపేట ఏఈ సాయి కిరణ్, గండుగులపల్లి ఏఈ రమేష్, సబ్ ఇంజనీర్స్ శివ శంకర్, విజయ్ కృష్ణ, సబ్ డివిజన్ పరిధిలో గల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు వాసవి కన్యకా పరమేశ్వరి పుట్టినరోజు వేడుక

### - వాసవి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**అశ్వారావుపేట రూరల్, మే 6 ప్రభాతవార్త:**

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పుట్టినరోజు వేడుక నేడు అనగా బుధవారం స్థానిక వాసవి దేవాలయంలో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ క్రమంలో విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనము, ధ్వజారోహణ, అఖండ దీపారాధన, మండపారాధన, 365 కలిశాలతో అమ్మవారికి సుగంధద్రవ్యములతో అభిషేకం, 102 మంది కన్నెపిల్లలచే, మహిళలచే అమ్మవారికి కుంకుమ పూజలు జరగనున్నాయని అనంతరం అన్నప్రసాదం కలదని దేవస్థాన అధ్యక్షులు ముత్తా సుమాకర్ తెలిపారు.




## నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

### - మాస్కలైన్ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతి

**దమ్మపేట, మే 6 ప్రభాతవార్త:**




దమ్మపేట గ్రామ పంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల జాబితాలలో అర్హులైన వారికి మాత్రమే ఇండ్లను ఇవ్వాలని సిపిఐఎంఎల్ మాస్కలైన్ అనుబంధ రైతు సంఘ డివిజన్ నాయకులు పండూరి వీరబాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం మాస్కలైన్ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పండూరి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను ఇండ్లు ఉన్నవారికి, భూములు ఉన్నవారికి కేటాయించారు కాని ఇండ్లు లేని నిరుపేదలు ఎంతో మంది ఉన్నా వారికి కేటాయించలేదన్నారు. కొంతమంది అధికార పార్టీ నాయకులు వారికి అనుకూలంగా కొంతమంది పేర్లను నమోదు చేసి ఉన్నారని అన్నారు. గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు ఇవ్వాలని చెప్పినప్పటికి అసలు ఇళ్ళ స్థలాలు లేని పేదలు ఎంతమంది ఉన్నారని వారికి ఇంటి స్థలాలను కేటాయించి ఇండ్లు కట్టించిఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాస్కలైన్ అనుబంధ రైతు సంఘం నాయకులు గంగాధర నాగమణి, జుంజునూరు ముక్తేశ్వరి, పాలగడి సత్యవతి, పెళ్ళూరు జగదీష్, నాగవల్లి తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలి

### - పేటలో సమ్మె గోడపత్రికల ఆవిష్కరణ

**అశ్వారావుపేట రూరల్, మే 6 ప్రభాతవార్త:**



కార్మికులకు హాని తలపెట్టే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ ఈనెల 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో గోడ ప్రతులు ఆవిష్కరించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ లేబర్ కోడ్‌లు అమల్లోకి వస్తే కార్మికులకు నిర్ణీత పని గంటలు, కనీస వేతనాలు అంటూ ఏమీ ఉండవని, యాజమాన్యాల దయ దాక్షిణ్యాలపై బ్రతకాల్సి వస్తుందని అన్నారు. కార్మిక చట్టాలను మార్చాలని, ఏ కార్మికుడు, ఏ కార్మిక సంఘం సవరించాలని ప్రభుత్వానికి నివేదించకపోయినా కార్పొరేట్ల మెప్పు కొరకు పట్టు పట్టి కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్లను తీసుకు వచ్చిందని అన్నారు. ఈనెల 20న జరిగే సార్వత్రిక సమ్మె జయప్రదానికై మున్సిపాలిటీ కార్యాలయం, వినాయకపురం, గుమ్మడివల్లి పిహెచ్‌సిల్లో ఆశా వర్కర్లు, మున్సిపాలిటీ వర్కర్ల సమావేశాన్ని నిర్వహించి సంబంధిత అధికారులకు సమ్మె నోటీసులు అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కన్వీనర్ నరసింహారావు, నాయకులు నాగేంద్ర, సత్యనారాయణ, రత్నకుమారి, నాగమణి, శుభాని, సుజాత, వెంకటమ్మ, లక్ష్మీ, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగానే లబ్ధిదారుల ఎంపిక

## - మేము ఎవరికీ పైకం ఇవ్వలేదు

## - ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు

**కారేపల్లి మే 6 ప్రభాతవార్త :**



భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగానే జరిగిందని మేము ఎవరికీ ఎలాంటి పైకం ఇవ్వలేదని లబ్ధిదారులు తెలిపారు. మండల పరిధిలోని భాగ్యనగర్ తండా పంచాయతీ సామ్య తండా వద్ద మంగళవారం పలువురు లబ్ధిదారులైన , భూక్య పరోస గుగులోతు భద్రమ్మ భూక్య తోపాలు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో ఎలాంటి అవకతవకలు జరగలేదని వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా కుటుంబాలను పరిశీలించే లబ్ధిదారుల ఎంపిక చేశారన్నారు . కొందరు కావాలని అవాస్తవ ఆరోపణలు చేస్తున్నారని వాటిలో నిజం లేదని తెలిపారు. లబ్ధిదారులమైన మేము ఎవరికీ ఎలాంటి పైకము ఇవ్వలేదని అన్నారు.. గత కొన్ని సంవత్సరాలుగా ఇండ్ల మంజూరి కాక ఇబ్బందులు పడుతున్నామని అధికారులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పలుమార్లు సర్వేలు చేసిన తర్వాతనే లబ్ధిదారుల ఎంపిక నిర్వహించారన్నారు. ఈ విషయమై ఇందిరమ్మ కమిటీ సభ్యులు హీరాలాల్ భీముడు మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపిక పలుమార్లు పరిశీలించిన తర్వాతనే జరిగిందని ఎలాంటి పొరపాటు జరగలేదని తెలిపారు. కొందరు కావాలని టిఆర్ఎస్ పార్టీ నేతల ప్రోద్బలంతోనే గొడవలు సృష్టిస్తున్నారని అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు అందరికీ ఒకేసారి మంజూరు చేయడం సాధ్యపడదు కాబట్టి దశలవారీగా లబ్ధిదారులకు ఇళ్ల మంజూరి చేయటం జరుగుతుందన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# గ్రామీణ ప్రాంతాల్లో బిజెపిని బలోపేతం చేస్తాం

## - బిజెపి జిల్లా నాయకులు పోలూరి రామచంద్రయ్య

**కామేపల్లి, మే 6 ప్రభాతవార్త:**



రానున్న కాలంలో బిజెపి పార్టీ ని గ్రామీణ ప్రాంతాల్లో మరింత గా బలోపేతం చేస్తామని బిజె పి పార్టీ జిల్లా సీనియర్ నాయ కులు పోలూరి రామచంద్రయ్య అన్నారు.మంగళవారం కామే పల్లిలో ఆ పార్టీ మండల కమి టీ సమావేశం మండల పార్టీ అధ్యక్షులు జర్పుల రామారా వు అధ్యక్షతన మంగళవారం జరిగింది.ఈ సందర్భంగా రామచంద్రయ్య మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నిక ల్లో సర్పంచ్, ఎంపీటీసీ,జడ్పి టిసి అభ్యర్థులుగా అన్ని గ్రా మాల్లో తమ పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తారని స్పష్టం చేశారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామని వెల్లడించారు.గ్రామీణ ప్రాంతా ల్లో ఉన్న ప్రజా సమస్యలను గుర్తించి కార్యచరణ రూపొం దించి అందుకు అనుగుణంగా ముందుకు సాగుతామని అ న్నారు.అన్ని వర్గాల ప్రజలను కలిసి తమ పార్టీ విధానాలను వివరిస్తామని ప్రజల్లో మమేకం అవుతామని వెల్లడించారు.ఈ సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు భూక్యా శ్రీను నాయక్, భాగం రంగారావు, మండల ప్రధాన కార్యదర్శి జర్పుల కృష్ణ నాయక్, సేట్యా, జర్పుల నరేష్,దీవెల నరసింహా రావు, పిచ్చయ్య,కాపర్తి వెంక టాచారి, అమిరినేని చిన్న వెంక టేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లిలో శివాలయం శంకుస్థాపనకు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ఆహ్వానం

**కామేపల్లి, మే 6 ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన కామేపల్లి లో గురువారం ఉదయం నిర్వ హిస్తున్న శ్రీ గురుహరి హర క్షేత్రం (శివాలయం) పునర్ని ర్మాణ శంకుస్థాపనకు హాజరు కావాల్సిందిగా ఇల్లందు ఎమ్మె ల్యే కోరం కనకయ్యను ఆలయ కమిటీ ఆహ్వానించారు.ఈ మేరకు మంగళవారం సాయం త్రం ఆయనను కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.దీంతో ఎమ్మెల్యే స్పందిస్తూ తప్పక హాజరు అవుతానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ గోట్టిపర్తి శివాజీ, మాజీ సర్పంచ్ అజ్మీర రాందా స్ నాయక్, కొర్ర రాములు సాయికుమార్,భూక్య సీతా రాములు తదితరులు పాల్గొ న్నారు.



# పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

## - సార్వత్రిక సమ్మెకు పాల్గొంటామని వైద్యాధికారికి వినతి

**కారేపల్లి మే 6 ప్రభాతవార్త :**



పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని దీని కనుగుణంగా ఈనెల 25వ తేదీన జరుగు సార్వత్రిక సమ్మెలో ఆశా వర్కర్లు పాల్గొంటారని తెలుపుతూ మంగళవారం మండల వైద్యాధికారి సురేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్ల యూనియన్ నేతలు మాట్లాడుతూకార్మిక చట్టాలను పునరుద్ధరించాలి. ఆశా వర్కర్లను కార్మిక చట్టాల పరిధిలోకి తీసుకురావాలన్నారు. అదేవిధంగా ఆశా వర్కర్లకు స్థిర కనీస వేతనం నెలకు రూ.26,000/లుగా నిర్ణయం జరగాలన్నారు.45, 46వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసుల ప్రకారం ఆశా వర్కర్లకు పెన్షన్ ఇతర సామాజిక భద్రతా ప్రయోజనాలను కల్పించాల్సి ఉంటుందన్నారుఆశా వర్కర్లను 3వ తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడంతోపాటు ఆశా వర్కర్లను శాశ్వత ఆరోగ్య కార్యక్రమం (పథకం)గా అన్నారు.దేశవ్యాప్తంగా ఒకేవిధమైన పని పరిస్థితులు అమలులోకి తేవాలనివేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, 20 రోజుల క్యాజువల్ సెలవులు మెడికల్ సెలవులను ఉండాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ ప్రకటించే వరకు పదవీ విరమణ ఉండరాదన్నారు.సీనియారిటీ ప్రాతిపదికన ఆశా వర్కర్లను (ఎయనీయం) పోస్టుల్లో పదోన్నతి కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వై రాధా కల్పన పుష్పావతి పద్మ రాజేశ్వరి ఈశ్వరి కుమారి దేవ కుమారి సరస్వతీ చంద్రమ్మ నరసమ్మ మంజ తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడ పిహెచ్‌సి సిబ్బందికి టిబి పరీక్షలు

**తల్లాడ, మే 06, ప్రభాతవార్త**



తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందికి వైద్యాధికారి డాక్టర్ ఐ. రత్న మనోహర్ ఆధ్వర్యంలో మంగళవారం టిబి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా రత్న మనోహర్ మాట్లాడుతూ నిత్యం క్షయ వ్యాధిగ్రస్తుల మధ్య విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఎవరికైనా టిబి వ్యాధి ఉన్నది లేనిది నిర్ధారణ కోసం ఈ పరీక్షను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ భాస్కర్, హెల్త్ సూపర్‌వైజర్ పెద్ద పుల్లయ్య, భద్రమ్మ, ఝాన్సీలక్ష్మి, టిబి సూపర్‌వైజర్స్ సురేష్, సంజీవ్‌కుమార్, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

# దేశంలో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్య ముస్లింలను వారి దేశాలకు పంపాలి

## - తహసిల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేసిన బిజెపి నేతలు

**కామేపల్లి, మే 6 ప్రభాతవార్త:**



అక్రమంగా నివసిస్తున్న పాకిస్తా న్, బంగ్లాదేశ్, మయన్మార్ దే శాలకు చెందిన రోహింగ్యా ముస్లింలను గుర్తించి వారి వారి దేశాలకు పంపాలని కోరుతూ మంగళవారం కామేపల్లి తహ సిల్దార్ సిహెచ్ సుధాకర్ కు బిజెపి మండల కమిటీ ఆధ్వ ర్యంలో మంగళవారం వినతిప త్రం అందజేశారు.ఈ సందర్భం గా బిజెపి నేతలు మాట్లాడు తూ ఏప్రిల్ నెలలో పహల్గం లో భారతీయులపై జరిగిన మరణ కాండపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యే క దృష్టి సారించిందని అన్నా రు.పైన పేర్కొన్న రోహింగ ము స్లింలను తక్షణమే వెళ్ళిపోవా లని వారు డిమాండ్ చేశారు. అలా వెళ్ళకుంటే భవిష్యత్తు లో సమస్యలు మొదలవుతా యని అన్నారు.ఈ కార్యక్రమం లో ఇల్లందు నియోజకవర్గ బి జెపి నాయకులు, మండల ఇం చార్జ్ బోడ పుణ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు జర్పుల రామారావు, బిజెపి రాష్ట్ర నాయకులు భూక్య శ్రీను నాయక్, బాగం రంగారావు, జిల్లా నాయకులు పోలూరి రామచంద్రయ్య, కొమ్మినేని భద్రయ్య,మండల ప్రధాన కా ర్యదర్శి జర్పుల కృష్ణ నాయక్, మండల నాయకులు అమిరినే ని చిన్న వెంకటేశ్వర్లు,నేలపాటి పిచ్చయ్య,అజ్మీర సేట్యా,జ ర్పుల నరేష్,దీవెల నరసింహా రావు,కాపర్తి వెంకటాచారి తది తరులు పాల్గొన్నారు.

# బాధితుడికి నగదు అందజేసిన మైనార్టీ నేత గౌసుద్దీన్

**కారేపల్లి మే 6 ప్రభాతవార్త, :**

సింగరేణి గ్రామపంచాయతీ మండల కేంద్రం అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన చిలుముల రాములు అనారోగ్యానికి గురి కావడంతో జిల్లా బి ఆర్ఎస్ మైనారిటీ నేత షేక్ గౌస్ ఉద్దీన్ 5000 రూపాయలు నగదు మంగళవారం అందజేశారు గత కొంతకాలం నుండి డయాలసిస్ వ్యాధితో బాధపడు తున్న రాములు కూలి పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు .ఇతనికి నలుగురు ఆడపిల్లలే.. ఈ విషయం తెలుసుకున్న గౌసుద్దీన్ నేనున్నానంటూ ముందుకు వచ్చి వైద్యం ఖర్చు లకు 5000 వేలరూపాయలు అందజేశాడు ఈ సందర్భంగా ఆయన బాధితుడుని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు ఉన్నాడు ఆయన త్వరగా కోలుకోవాలని దేవుని కృప తనకు తన కుటుంబానికి తోడుగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డొంకెన రవీందర్ గౌడ్ మాజీ వార్డు నెంబర్ ఎండి ఖలియుల్ల ఖాన్ తాళ్లూరి కోటి భూక్య చందు నాయక్ ఎల్లబ్బాయి వెంకటి తదితరులు పాల్గొన్నారు



# దేశవ్యాప్తంగా 20న జరిగే టోకెన్ సమ్మెను జయప్రదం చేయండి

**- ఏఐటియుసి నేత రాజ్ కుమార్**



**సత్తుపల్లి మే 6 ప్రభాతవార్త :**

దేశవ్యాప్తంగా ఈనెల 20వ తేదీన జరిగే ఒక్కరోజు టోకెన సమ్మెను జయప్రదం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కొరివి రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. సత్తుపల్లి జె.వి.ఆర్ ఓసి గేట్ మీటింగ్ లో మంగళవారం బ్రాంచ్ ఉపాధ్యక్షుడు దారా భీమయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజకుమార్ హాజరై సమ్మె జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చా రు. పోరాటం చేసి సాధించుకున్న 44 చట్టాలు ఉంటే దాంట్లో కార్మికులకు ఉపయోగపడే 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి యాజమాన్యనికి అనుకూలంగా ఉండే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అట్లాగే వికేఓసి, సత్తుపల్లి ఓసి త్రీలో తీసే ఓబిని ప్రైవేట్ లచే తీసే విధంగా బొగ్గును మన సింగరేణి సంస్థ ద్వారా నే తీసే విధంగా చర్యలు తీసుకోవాలని, కొత్త గనులను ప్రారంభించాలని,కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, అట్లాగే స్ట్రక్చర్ కమిటీలో హాజరై పలు సమస్యలపై చర్చించడం జరిగిందని ఆయన అన్నారు.వీటిపై సి అండ్ ఎండి అయినటువంటి బలరాం నాయక్ ఐఆర్ఎస్ సమస్యల పై స్పందిస్తూ త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగినది అని అన్నారు.ఈ సమావేశానికి సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కామ్రేడ్ జి. వీరస్వామి సత్తుపల్లి ఓసి బ్రాంచ్ కార్యదర్శి కామ్రేడ్, సముద్రాల. సుధాకర్ కేజియం ఏరియా అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి జె. గట్టయ్య సత్తుపల్లి బ్రాంచ్ అసిస్టెంట్ కార్యదర్శి కామ్రేడ్ సూర్య ప్రకాష్ బ్రాంచ్ ఆఫీస్ బేరర్స్ దమ్మాలపాటి నరసింహారావు ఫిట్ కార్యదర్శి కామ్రేడ్ ,జి. నరసింహారావు వి.శ్రీధర్, బి.సుధాకర్, బద్రు, కంచ శ్రీనివాస్, భారోత్ శ్రీను, మధుకుమార్, కూనం వెంకటేశ్వర్లు, రోంటాల సురేష్, శంకర్, బి.నరేందర్, ఈపీ ఎలక్ట్రిషన్ ఈ.సుధాకర్, షామంత్, తిరుపతి,యాకూబ్ పాషా, వినయ్, గాజ వెంకటేశ్వర్, నాగార్జున, భస్కర్లాల్, మోతిలాల్, మహేష్, జహంగీర్, నాగేశ్వరరావు బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

# కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు...

**- మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి**

**వార్షికోత్సవంలో ఎమ్మెల్యే**

**సత్తుపల్లి మే 6 ప్రభాతవార్త :**

పేదవాడైన కోటేశ్వరుడైన ఎంత సంపాదించినా జానడు పొట్ట కోసం చివరికి చేరేది ఆరడుగుల స్థలంకి అని చేసిన సేవ మాత్రం తరతరాలుగా మిగిలిపోతుందని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితిద్వితీయ వార్షికోత్స వం మంగళవారం ఆ సంస్థఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు. తన చిన్నారి ఏడేళ్ల వయసులో తల సేమియా వ్యాధిసోకి ఎన్ని లక్షలు ఖర్చుపెట్టిన దక్కలేదని ఇలాంటి వ్యాధి భవిష్యత్తులో ఎవరికి రాకూడదని భార్యాభర్తలు ఇద్దరం నిర్ణయించుకొని ఆశ స్వచ్ఛంద సంస్థ ఏర్పాటుచేసి స్వయంగా బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేసి పేద ప్రజలకు అందిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. నేటి సమాజంలో ఇలాంటి వ్యాధి సోకిఎంతోమంది పేదవారు ఇబ్బంది పడుతున్నారని అలాంటి వారికోసం ఈ ఆశ స్వచ్ఛంద సంస్థ పాతికేళ్ల నుంచి ప్రజల మధ్య ఉంటూ పనిచేస్తూ ఉన్నందుకే నాకి ఎమ్మెల్యే పదవి కూడా ప్రజలు అందించి మరింత ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గుర్తు చేశారు. మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ద్వితీయ వార్షికోత్స వ సందర్భంగా 2025 జాతీయ విశిష్ట సేవా రత్న పురస్కారాలు అవార్డులను పలువురుకు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి చేతుల మీదుగా అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటి కిరణ్ ప్రముఖ న్యాయవాది పోలిశెట్టి హైమావతి, కళా రత్న చిలుముల బాల్ రెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాసరావు మాజీ మున్సిపల్ వైస్ పర్సన్ తోట సుజలా రాణి న్యాయవాదులు ప్రముఖులు హాజరైన వారిలో ఉన్నారు.




# కేటీఆర్ సభను విజయవంతం చేయండి

**పెనుబల్లి, మే06ప్రభాత వార్త :**

ఈనెల 9న జిల్లాలోని మిట్టపల్లి లో జరిగే భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల.తారకరామారావు పర్యటన విజయవంతం చేయాలని సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సుందర వెంకట వీరయ్య నాయకులకు పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని పెనుబల్లి లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దివంగత నాయకులు డిసిఎంఎస్ చైర్మన్ కీర్తిశేషులు రాయల వెంకటేష్ శేషగిరిరావు విగ్రహావిష్కరణకు కేటీ రామారావు వస్తున్నారని వారి పర్యటనకు మండలం నుండి అధిక సంఖ్యలో పార్టీ నాయకత్వం కదిలి రావాలని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కనకాగాల.వెంకటరావు మాజీ జెడ్పిటిసి చెక్కిలాల.మోహన్రావు, లక్కినేని.వినిల్ వంగా. గిరిజపతిరావు కోటగిరి.సుధాకర్ బాబు కొప్పుల.గోవిందరావు, గౌస్ లగడపాటి.శ్రీనివాసరావు గోదా.చెన్నారావు బెల్లంకొండ.చలపతిరావు దొడ్డపనేని.రవి కోట.ప్రభాకర్,మరకాల.చంటి



# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా అధికారులు

**కల్లూరు ప్రభాతవార్త :**

కల్లూరు మండలం పుల్లయ్య బంజరలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం జిల్లా అధికారులు సివిల్ సప్లై జిల్లా అధికారి శ్రీలత, డిపిఎం దర్గయ్య ,పిడి డిఆర్డిఏ సన్యాసయ్య లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గన్నిసంచులు లారీలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలును త్వరితగతిన పూర్తి చేయాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి చేయాలని కొనుగోలు కేంద్రం ఇన్చార్జిలకు ఆదేశించారు. అదేవిధంగా రైతుకు ఎటువంటి తరుగు తేడా లేకుండా కొనుగోలు చేస్తామని అధికారులు రైతులకు హామీ ఇచ్చారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమకు సమాచారాన్ని అందించాలని ఆర్డీవో రాజేంద్ర గౌడ్ తెలిపారు. నేరుగా తమ కార్యాలయం కు వచ్చి సమాచారాన్ని కానీ ఫిర్యాదును కానీ అందించవచ్చని రైతులకు వివరించారు. అనంతరం రైతులతో మాట్లాడి,ధాన్యం రాశులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి,తహసిల్దార్ పులి సాంబశివుడు, కొనుగోలు కేంద్రం ఇన్చార్జి, ఉషోదయ మండల సమైక్య సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.




# వేంసూరులో తెలుగుదేశం పార్టీ గుర్తింపు కార్డులు పంపిణీ

**- తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొంతు భాస్కరరావు**

**వేంసూర్, మే 6, ప్రభాతవార్త:**



తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్డులను వేంసూరు గ్రామంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొంతు భాస్కరరావు ఆధ్వర్యంలో మంగళవారం పంపిణీ చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని కోరారు.రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు నూతన గ్రామ కమిటీలు మండల కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.పార్టీ పునర్ వైభవానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,సత్తుపల్లి నియోజకవర్గం పర్యవేక్షకులు కేతినేని హరీష్ సూచనల మేరకు మండలంలో కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు.తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం అగ్రభాగాన నిలువగా నియోజకవర్గాల పరిధిలో సత్తుపల్లి నాలుగవ స్థానంలో నిలిచిందని తెలిపారు,తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీల ఏర్పాటులో భాగంగా మండల కేంద్రమైన వేంసూర్ లో షేక్ బోలా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అదేవిధంగా మిగిలిన గ్రామాల్లో గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి తదుపరి మండల కమిటీలను ఎన్నుకోవడం జరుగుతుంది.పేర్కొన్నారు పార్టీ సభ్యత్వ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, కొప్పుల నాగేశ్వరరావు, శేష మల్లయ్య ప్రభాకరరావు, కుమారి, సరోజిని, సత్యవతి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రరావు బంజర్‌లో పలు కుటుంబాలను పరామర్శించిన సండ్ర



**పెనుబల్లి, మే 06, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని రామచంద్రరావు బంజర్ గ్రామం లో ఇటీవల మరణించిన మరకాల శ్రీను, పరిగడుపు దావీదు, చెన్ను చిట్టియ్య కుటుంబాలను మంగళవారం సత్తుపల్లి మాజీ సీనియర్ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య పరామర్శించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పుష్పంజలి ఘటించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమం లో పెనుబల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకటరావు, యలమర్తి శ్రీను, మరకాల చంటి, మరకాల వెంకీ, మరకాల మధు, పరిగడుపు రాములు, చెన్ను మోహన్ రావు, మరకాల రాంబాబు, మరకాల ఆనందరావు, తడికమళ్ల జయరావు, బొమ్మకంటి వసంత రావు, మణికల రాములు, మరకాల పుల్లయ్య, చెన్ను చిన్న ఆబ్బయ్య, మరకాల భాస్కర్, మరకాల నాగేశ్వరరావు, బీఆర్ఎస్ కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

## - జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య

**కూసుమంచి, మే 6 (ప్రభాతవార్త) :**



రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య అన్నారు. మంగళవారం మండలంలోని నాయకన్ గూడెం, పాలేరు, కూసుమంచి గ్రామాలలోని ఎరువులు, పురుగుమందుల దుకాణాలను ఆయన మండల వ్యవసాయాధికారిణి వాణితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులకు విత్తనాలు నాణ్యమైన వాటినే అందించాలని కోరారు. డీలర్లు ఆవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. నకిలీలకు తావులేకుండా ఉండాలని సూచించారు. ఎరువులు, విత్తనాలు, మందులకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్లు ఎప్పటికప్పుడు అప్డేట్ ఉండాలని కోరారు. డీలర్లు తప్పనిసరిగా లైసెన్స్ ను ప్రదర్శించాలని కోరారు. ఎరువులు, విత్తనాలు పీఏసీఎస్ మిషన్ ద్వారానే విక్రయాలు చేయాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠినంగా చర్యలుంటాయని హెచ్చరించారు.

# అంతర్గతరోడ్లకు మహర్దశ

## - మణుగూరు ఏరియా ఏఐటీయూసీ వైస్‌ప్రెసిడెంట్ ఎంవీ.రామనర్సయ్య

**మణుగూరు, ప్రభాతవార్త, మే06 :**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీలోని అంతర్గతరోడ్లకు మహర్దశ పట్టిందని ఏరియా ఏఐటీయూసీ వైస్‌ప్రెసిడెంట్ ఎంవీ.రామనర్సయ్య అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియా పీవీకాలనీలో నూతనంగా రూ.1.83కోట్లతో నిర్మిస్తున్న అంతర్గతరోడ్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మణుగూరు ఏరియాలో తొలిసారిగా జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో యాజమాన్యం దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరిస్తున్నారని అన్నారు. అంతర్గతరోడ్ల పనులకు పెద్దఎత్తున నిధులు మంజూరుచేసిన యాజమాన్యానికి ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా బ్రాంచికమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా నివశిస్తున్న పాకిస్తాన్ ముస్లింలను వెంటనే పంపాలి

## - మణుగూరు తహశీల్దార్‌కు బీజేపీ నాయకుల వినతి

**మణుగూరు, ప్రభాతవార్త, మే06 :**

మణుగూరు మండలంలో అక్రమంగా నివశిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్, మయన్మార్, రోహింగ్య ముస్లింలను గుర్తించి వెంటనే వారి స్వదేశాలకు పంపాలని కోరుతూ మంగళవారం మండల బీజేపీ నాయకులు స్థానిక తహశీల్దార్ ఎం.ఇమ్మానియేల్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్రపార్టీ పిలుపులో భాగంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు మణుగూరు మండల బీజేపీ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేసినట్లు ఆపార్టీ రాష్ట్రకార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పట్టా భిక్షపతి, జిల్లా కౌన్సిల్ మెంబర్ కుంజా రామకృష్ణ, కామసాని మధుసూదన్, ఎంఎం.రాజు కుంజా వసంత తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసానికి సిబిల్ స్కోర్‌తో ముడి పెట్టడం సరికాదు

## - ఏఐవైఎఫ్ పాలేరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి వెల్లడి

**నేలకొండపల్లి, మే 6 ప్రభాతవార్త;**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం పథకానికి సిబిల్ స్కోర్ తో ముడి పెట్టడం సరికాదని ఏఐవైఎఫ్ పాలేరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వందల కోట్ల రూపాయలు ఎగ్గొడుతున్న కాంట్రాక్టర్లకు, పారిశ్రామిక వేత్తలకు, బడా బాబులకు బ్యాంకులు, ప్రభుత్వాలు సిబిల్ చూడకుండా వందల కోట్ల రుణాలు, సహాయ, సహకారాలు అందజేస్తున్నారని ఆయన అన్నారు. రాజీవ్ యువ వికాస పథకం కు దరఖాస్తు చేసుకున్న బడుగు, బలహీన వర్గాల నిరుపేదలకు. రుణాలు ఇవ్వడానికి ప్రభుత్వం కొర్రీలు పెట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. నిరుద్యోగ యువతకు గతం లో తీసుకున్న వ్యక్తిగత రుణాలకు ప్రభుత్వం ఇప్పుడు యువ వికాసానికి ఇచ్చే రుణాలకు లింక్ పెట్టే ఆలోచన మానుకోవాలని ఆయన చెప్పారు. ఈ సమావేశం లో పలువురు ఏఐవైఎఫ్ పాలేరు నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

# టెన్త్ పాసైన విద్యార్థులకు ఘనసన్మానం

**కూసుమంచి, మే 6 (ప్రభాతవార్త) :**



పది పాసైన విద్యార్థులు.. భవిష్యత్ చదువుల్లో మంచిగా చదువుకుని ఉన్నతులుగా ఎదగాలని, ఉన్న ఊరికి, కన్నవారికి పేరు తీసుకురావాలని స్కూల్ పూర్వ విద్యార్థి, జర్నలిస్ట్ పెండ్ర అంజయ్య ఆకాంక్షించారు. ఇటీవలే ప్రభుత్వం ప్రకటించిన పదోతరగతి ఫలితాల్లో కూసుమంచి మండలం జీళ్ళచెరువు ఉన్నత పాఠశాలకు చెందిన సురభి సుశ్వాంతి, రేపాకుల సాహితి, పోతురాజు అస్మిత, ఐతగాని సరస్వతి, డి. శ్రావణి, మాదారపు శ్రీజ, దారావత్ సచిన్, ద్రావిడ్ జితేందర్ మరి కొంత మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ మేరకు మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తుమ్మా శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెండ్ర అంజయ్య, మరో పూర్వ విద్యార్థి, కొండా శ్రీనివాస రావు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ముందుగా విద్యార్థులందరికీ స్వీట్లు తినిపించి అభినందించారు. భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, ఎస్. రాజా, ఎం. నిరజ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మణుగూరులో పర్యటించిన జడ్పీ సీఈవో నాగలక్ష్మి

**మణుగూరు, ప్రభాతవార్త, మే06 :**



మణుగూరు మండలంలో మంగళవారం జడ్పీ సీఈవో నాగలక్ష్మి పర్యటించారు. తొలుత మండల పరిషత్ కార్యాలయంలో రికార్డులు పరిశీలించి రాజీవ్ యువవికాసం, ఇందిరమ్మ ఇండ్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మండలంలోని నర్సరీలను, స్వచ్ఛభారత్ అమలు, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ కేంద్రం ఏర్పాటు భూమిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ ఇమ్మానియేల్, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# ఉపాధి కూలీలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

## -మండల బిజెపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ డిమాండ్



**నేలకొండపల్లి, మే 6 ప్రభాతవార్త:**

మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద గ్రామాలలో పని చేస్తున్న కూలీలకు పని ప్రదేశాలలో తగిన సౌకర్యాలు కల్పించాలని నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ డిమాండ్ చేసారు. మంగళవారం కొత్తకొత్తూరు గ్రామం వద్ద ఉపాధి కూలీలు పని చేస్తున్న పని ప్రదేశాలను ఆయన సందర్శించి పరిశీలించారు. ఉపాధి కూలీలు పని చేస్తున్న ప్రదేశాలలో వద్ద నీడనిచ్చే షామియానాలు ఏర్పాటు చేయాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని ఆయన చెప్పారు. ఉపాధి కూలీలకు మెరుగైన వసతులు కల్పించాలని ఆయన సంభందింత అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజేపి నాయకుడు కళ్యాణం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బైరవునిపల్లి టిడిపి గ్రామ కమిటి అధ్యక్షుడుగా పొదిల లక్ష్మయ్య ఎన్నిక



**నేలకొండపల్లి, మే 6 ప్రభాతవార్త:**

బైరవునిపల్లి గ్రామ టిడిపి అధ్యక్షుడుగా పొదిల లక్ష్మయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనారు. మంగళవారం బైరవునిపల్లి గ్రామం నందు తెలుగుదేశం పార్టీ బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూక హనుమంతరావు ఆధ్వర్యంలో బైరవునిపల్లి గ్రామ టిడిపి కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటి ఉపాధ్యక్షులుగా బుర్ర నాగభూషణం, ప్రధాన కార్యదర్శిగా బాలిన మల్లయ్య, కార్యదర్శులుగా పెద్దపాక నాగేశ్వరరావు, పెద్దపాక శ్రీను, కోశాధికారిగా ఎడ్ల పుల్లయ్య, కార్యనిర్వాహక సభ్యులుగా వీరయ్య, మరికంటి నాగేశ్వరరావు, కార్యనిర్వాహక కార్యదర్శులుగా బొమ్మ గోవిందరావు, బాలిన లక్ష్మీనారాయణ, సభ్యులుగా పెద్దపాక నాగరాజు, పెద్దపాక బద్రి, పెద్దపాక వీరబాబు, తోట వెంకటేశ్వర్లు, బర్రలతో పాటు మరి కొందరితో గ్రామ టిడిపి కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# నియోజకవర్గంలో ఎంఎల్ఏ యే సుప్రీం

**ఇతరులెవ్వరూ వేళ్లు పెట్టకండి**

**గిరిజన శాసనసభ్యుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టాలి**

**జారె ఆగ్రహంతో కాంగ్రెస్ అంతర్గత ఆదేశాలు**

**రంగంలోకి నేరుగా రేవంత్**

**అవమానించిన ఆర్ అండ్ అండ్‌బి పై చర్యకు రంగం సిద్ధం**

**ఆయిల్‌ఫెడ్ కార్యకలాపాలపైనా ఆరా**

**"ఆది" కి పెరుగుతున్న మద్దతు**

**అనేకమంది ప్రముఖుల సంఘీభావం**

**స్థానిక ఎన్నికల్లో గట్టి నిఘా**



అశ్వారావుపేట-ప్రభాతవార్త

అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణకు ఈమధ్య జరిగిన ఆవమాన క్రమంలో., కాంగ్రెస్ పార్టీ కట్టు దిట్టమైన నిర్ణయాలు తీసుకున్నట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. అజాతశత్రువైన ఆది ఆత్మాభిమానానికి నిలువునా నిప్పు పెట్టిన ఆర్‌అండ్‌బి ఒంటెద్దుపోకడలపై సమగ్ర విచారణ జరిపేందుకు నిర్ణయించడంతో పాటుగా.,ప్రతీ నియోజకవర్గంలో.,స్థానిక ఎంఎల్ఏ కే సమస్తాధికారాలు ఉండేలా చూడాలని, ఎవరెంతటి వస్తాదులైనా తమ పరిధులు దాటి హద్దుమీరి ఇతరుల వ్యవహారాల్లో "కాళ్ళూ..వేళ్ళూ" ఎట్టిపరిస్థితుల్లోనూ పెట్టకూడదని, స్పష్టమైన అంతర్గత ఆదేశాలిచ్చినట్లు తెలుస్తున్నది. రహదారులు భవనాల అధికారులు చేసిన పనికి ఆదినారాయణ ఆగ్గిమీద గుగ్గిలమైన విషయం పాఠకులకు విదితమే. పూసుగుంట అటవీమార్గంలోని అభివృద్ధి పనులకు సంబంధించి, మాటమాత్రమైనా ఎంఎల్ఏ కి అధికారులు చెప్పకపోవడంతో రచ్చరచ్చయింది. "ఆ..మాముందు మా అనుభవం ముందు ఆయన హోదా ఎంత" అనుకున్నారో లేక "మర్రిమాను నీడుందని విర్రవీగారో" తెలియదుగానీ.,గిరిజన ఎంఎల్ఏ అనికూడా చూడకుండా పరాభవించారు. జారెకి అత్యంత సన్నిహితులు కొందరు ప్రభాతవార్తతో మాట్లాడుతూ.,మేము పుట్టి బుద్ధెరిగాక ఏనాడూ ఆయనలో ఆగ్రహం ఇంతిలా కట్టలు తెంచుకోవడం చూడలేదని చెప్పారు. ఈ "నియంత యంత్రాంగం" ఎంతగా బాధించకపోతే ఆయన తన సహనాన్ని కోల్పోయారో దీన్నిబట్టి అర్థమవుతుంది. ఇదొక్కటే కాదు.,అశ్వారావుపేట సెంట్రల్ లైటింగ్ పనుల విషయంలోనూ ఈ భవనాల శాఖ ఇలానే ప్రవర్తించింది. ఎంఎల్ఏ వచ్చి ఓ మాట చెబితే ఆ మర్నాడే జిల్లా స్థాయి అధికారి వచ్చి సొంతపెత్తనం చేయాలని చూసి బోల్తా పడ్డారు. ఆరోజూ దీనిపై ఆదినారాయణ సదరు అధికారిని తీవ్రంగా మందలించారు. అయినా పద్ధతి మార్చుకోలేదంటే గిరిజన శాసనసభ్యులంటే వీళ్ళకి ఎంత చులకన భావమో అర్థమవుతుంది. ఈ ఆరోపణ మేం చేస్తున్నది కాదు. స్వయానా ఆయనే అన్నారు. నేను పిచ్చివాడిలా కనిపిస్తున్నానా, మీరు నా మనోభావాలను దెబ్బతీస్తున్నారంటూ ఒంటికాలిపై లేచారు. అడుగడుగునా ఈ శాఖ ఇలానే వెర్రి గంతులు వేస్తున్నట్లు ఎంఎల్ఏ కి అతి సన్నిహితులు ఆరోపిస్తున్నారు. తెలంగాణా ఆయిల్‌ఫెడ్ వ్యవహారశైలికూడా ఇలానే ఉన్నదని, అప్పారావుపేట-అశ్వారావుపేట ల్లో కోట్ల విలువైన సివిల్ వర్కులు జరుగుతుంటే కనీసం తమ ఎంఎల్ఏ దృష్టికి తీసుకురాలేదని, ఇకపై ఇలాంటి ఆటలు సాగకుండా ఏర్పాట్లు తప్పవని ఆయన ప్రధాన సన్నిహితులు కొందరు ప్రభాతవార్త వద్ద హెచ్చరించారు. "రాజ్యాధికారమనేది ఓ వెయ్యేళ్ళు వర్థిల్లేది కాదని.,గతంలో ఎందరో నేతలు పాలించారు.,కాలగమనంలో కనుమరుగయ్యారు.,ఎవరైనా ఇంతే" అనుకోవడం మానేసి, ఎల్లకాలం ఈ భూమ్మీద ఉట్టిగట్టుకుని అధికారాన్ని వెలగబెట్టాలనే భ్రమల్లో బతికే జీవులు.,ప్రకృతి ధర్మాన్ని గ్రహిస్తే ఈ అవస్థలుండవంటూ ఓ సీనియర్ రాజకీయ నాయకులు వ్యాఖ్యానించారు. మరి దాని అర్థమేంటో ఆయనా విడమరచి చెప్పలేదు గానీ.,అందులో ఏదో బ్రహ్మరహస్యం ఉండేఉంటుంది.

## రంగంలోకి రేవంత్

ఎంఎల్ఏ ఆదినారాయణ ఆగ్రహ వ్యవహారం నేరుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దాకా వెళ్ళినట్లు.,దీనిపై ఆయన పార్టీలో చర్చించినట్లు అత్యంత విశ్వసనీయంగా తెలిసింది. ప్రతీ నియోజకవర్గంలో ఆయా ఎంఎల్ఏ ల గౌరవానికి ఎవరు భంగం కలిగించినా సహించరాదని వ్యాఖ్యానించారట. అంతేకాకుండా అశ్వారావుపేట ఆర్‌అండ్‌బి నిర్వాకంపై విచారణ జరిపి నివేదిక కావాలని అడిగినట్లు చెబుతున్నారు. శాసనసభ్యుల గౌరవాన్ని కాపాడే విషయంలో అవసరమైతే క్రమశిక్షణ కోణ ంలోనూ చూడాలని అన్నారట. ఏడాదికి పైగా ఓపిక పట్టి ఇక గత్యంతరం లేని పరిస్థితుల్లో ఆదినారాయణ ఫైరయ్యారు. దీంతో చాలామంది ఇతర ప్రాంతాల ఎంఎల్ఏ లు కూడా ఈయనకు సంఘీభావం తెలిపినట్లు చెబుతున్నారు. ఎక్కడా తగ్గవద్దని "ఎవరికుండే గొప్ప వారికుంటుంది.,ఇక్కడ ఎవరూ శాశ్వతం కాదని" రాష్ట్రానికి చెందిన కొందరు సీనియర్ శాసన సభ్యులు ఫోన్‌లో జారెకి సంఘీభావం తెలిపారని సమాచారం. ఈదారిలోనే అనేకమంది ప్రముఖులు మద్దతుగా నిలబడుతున్నారట. మీరిలానే స్పందించండి ఇక్కడెవరూ మోనార్క్‌లు కాదంటూ వ్యాఖ్యానిస్తున్నట్లు తెలిసింది.

## స్థానిక ఎన్నికలొస్తే ఓ కన్నేయండి

"ఆది" ఆగ్రహ నేపథ్యంలో మరో ఆసక్తికర పర్యవసానం తెరమీదికొచ్చింది. ఒకవేళ స్థానిక ఎన్నికలు పెడితే కనుక.,ఎంఎల్ఏ మీద కోపంతో ఏదేని శక్తులు కుట్రలు చేస్తాయేమో అనే అనుమానం ఇప్పుడు అధిష్ఠానం ముందుకి వచ్చిందని సమాచారం. ఈయనపై కోపంతో కాంగ్రెస్ వెన్నులో కత్తులు దింపుతారేమోననే సమాచారం తెరమీదికొచ్చింది. దీంతో అధిష్ఠానం అప్రమత్తమైందట. "ఇందులోనే ఉంటూ..ఇందులోనే తింటూ..మంది పాట పాడే భావాలేవైనా మెడకాయ కోస్తాయేమో" అనే భయం పట్టుకుందిప్పుడు. ఈ ఆలోచనతోనే ఓ కన్నేసి ఉంచాలని, ఏమాత్రం అనుమానం వచ్చినా నివేదిక ఇవ్వాలని నిఘా విభాగానికి ఆదేశాలు కూడా ఇచ్చేసినట్లు స్పష్టమైన సమాచారం ప్రభాతవార్తకు అందింది.

# ఏసీబీ వలలో సింగరేణి డ్రైవర్

- **బదిలీలు, అన్‌ఫిట్, ఉద్యోగాలు ఇప్పిస్తా...**
- **బాధితుల నుంచి రూ.50 లక్షల వరకు వసూలు**
- **సింగరేణి విజిలెన్స్ నివేదిక ఆధారంతో రంగంలో దిగిన ఏసీబీ**
- **తెల్లవారుజామున అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు**
- **విచారణలో బయటపడనున్న నిజాలు..**

కొత్తగూడెం, మే 6 – ప్రభాతవార్త:



తనకు సింగరేణి ఉన్నతాధికారులు తెలుసు... అందరి ఫోన్ నంబర్లు తన మొబైల్‌లో ఉన్నాయి... తనకు తెలియకుండా సింగరేణిలో ఎలాంటి నియామకాలు జరగవు... కొత్తగా ఉద్యోగాలు రావాలన్నా ... నోటిఫికేషన్ ప్రకారం ధరఖాస్తులు చేసుకొని పరీక్షలు రాసినా కానీ తాను చెప్పిన వారికే ఉద్యోగాలు వస్తాయని, అలాగే మెడికల్ అన్‌పిట్ కావాలన్నా, బదిలీలు, డిప్యుటేషన్లు కావాలన్నా తనకు డబ్బులిస్తే చాలు ఆ పనులు వెంటనే అయిపోతాయంటూ సింగరేణిలో ఓ ఎంవీ డ్రైవర్ తన చేతివాటం ప్రదర్శిస్తున్నాడు. అతని మాయమాటలకు నమ్మిన వారంతా లక్షల్లో డబ్బులు ఇచ్చినట్లు తెలుస్తోంది... తీరా తాను చెప్పినట్లు జరగకపోవడంతో వారంతా సింగరేణి విజిలెన్స్ విభాగాన్ని ఆశ్రయించారు. వెరసీ పూర్తి నివేదిక తయారు చేసిన తర్వాత విజిలెన్స్ అధికారులు ఇచ్చిన నివేదిక ఆధారంగా ఏసీబీ అధికారులు మంగళవారం తెల్లవారు జామున ఇంట్లో ఉన్న సమయంలో దాడులు నిర్వహించి అదుపులోకి తీసుకున్నారు... ఇప్పుడు ఈ సంఘటన చర్చనీయాంశంగా మారింది...

ఏసీబీ అదుపులో సింగరేణి మెయిన్ వర్క్ షాప్ డ్రైవర్ అన్న బోయిన రాజేశ్వరరావు. సంస్థలో ఉద్యోగాలు ఇప్పిస్తానని, మెడికల్ అన్ ఫిట్ చేయిస్తానని, బదిలీలు చేయిస్తానని 50 లక్షల రూపాయల వసూళ్లకు పాల్పడినట్టు సమాచారం. ఆయనతోపాటు మరో బృందంగా ఏర్పడి అక్రమాలకు పాల్పడుతున్నట్టు తెలుస్తోంది. ఈ ముఠాలో ప్రధానంగా గతంలో సంస్థ ఉద్యోగిగా ఉంటూ అనేక అవకతవకలకు పాల్పడి డిస్మిస్ కు గురైన ఓ ఉద్యోగి ప్రముఖ పాత్ర వహిస్తున్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. అవినీతి ఆరోపణలతో ఉద్యోగం పోగొట్టుకున్న ఆయన ప్రస్తుతానికి న్యాయవాదిగా అవతారం ఎత్తి మరిన్ని అక్రమ పనులకు పూనుకుంటున్నాడు. ఈ నేపథ్యంలోనే సంస్థలోని కొందరి ఉద్యోగులను అనుచరులుగా పెట్టుకొని అక్రమాలకు తెర లేపినట్టు పలువురు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలో దిగిన అవినీతి నిరోధక శాఖ అధికారులు పక్క ఆధారాలతో రాజేశ్వరరావు ను అదుపులోకి తీసుకున్నారు. ఇందులో మరి కొంతమంది పేర్లు తెరపైకి వచ్చే అవకాశం ఉంది.

ఈ సందర్భంగా ఇల్లెందు గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏసీబీ డీఎస్పీ రమేష్ వివరాలు వెల్లడించారు. సింగరేణి కొత్తగూడెం మెయిన్ వర్క్‌షాప్‌లో ఎంవీ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న నింధితుడు అన్నబోయిన రాజేశ్వరరావు గత మూడు నాలుగు సంవత్సరాల నుంచి అక్రమాలకు తెరలేరపారని, సింగరేణి కార్మికులు మెడికల్ బోర్డుకు ధరకాస్తు చేసుకున్న వారిని, వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న రిక్వెస్ట్, ట్రాన్స్ ఫర్‌లు, డిప్యుటేషన్ కోసం ధరఖాస్తులు చేసుకున్న వారికి, సింగరేని నోటిఫికేషన్ల ద్వారా ఉద్యోగాల కోసం ధరఖాస్తు చేసుకున్న వారిని టార్గెట్‌గా చేసుకొని ఈ దందాకు పాల్పడుతున్నాడు. ఉన్నతాధికారులు తనకు తెలుసునని నమ్మబలికాడు. సింగరేని అధికారుల పేర్లతో తన ఫోన్‌లో నంబర్లు సేవ్ చేసుకొని అది బాధితులకు చూపిస్తూ అందరినీ మోసం చేయగలిగాడు. ఇప్పటి వరకు సుమారు రూ.50 లక్షల వరకు వసూలు చేసినట్లు తెలుస్తోంది. పూర్తి విచారణ అనంతరం మరింత వివరాలు వెల్లడిస్తామన్నారు. ఈ విచారణలో ఎవరున్నప్పటికీ, ఏ స్థాయిలో అధికారులు ఉన్నా కానీ వదిలేది లేదని, ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# భద్రాద్రి రామయ్య హుండీ ఆదాయం లెక్కింపు

**-స్వామి వారి ఆదాయం రూ.1,76,00,347లు**

**-వివరాలు వెల్లడించిన దేవస్థాన ఈవో రమాదేవి**

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో హుండీల ద్వారా వచ్చిన ఆదాయాన్ని మంగళవారం దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి పర్యవేక్షణలో దేవస్థానం ఆవరణంలోని చిత్రకూట మండపంలో దేవస్థాన సిబ్బంది లెక్కించారు. లెక్కింపు అనంతరం ఆదాయ వివరాలను రమాదేవి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ... శ్రీస్వామి హుండీ ఆదాయం మొత్తం రూ.1,76,00,347లు వచ్చిందని, అందులో బంగారం 115 గ్రాములు, వెండి 1.390 కేజీలు సమకూరాయన్నారు. అదేవిధంగా విదేశీ కరెన్సీ అయిన యూఎస్ డాలర్స్ 90, అరబ్ అమిరిటీ 110 థిరామ్, ఇంగ్లాండ్ పౌండ్స్ 30, సింగపూర్ డాలర్స్ 2, ఉగాండ హిల్లింగ్స్ 60వేలు, ఓమాన్ బైసా 200, ఓమాన్ రియాల్స్ 1, ఖత్తార్ రియాల్ 1, రోమానీ 2, న్యూజిల్యాండ్ డాలర్స్ 5, మలేషియా రింగిట్స్ 5, థైలాండ్ బాట్స్ 20, మెక్సికో పెసోస్ 50లు వచ్చాయని వెల్లడించారు. చివరి సారిగా హుండీలను మార్చి 20వ తేదీన లెక్కించినట్లు వెల్లడించారు. అనంతరం వచ్చిన ఆదాయాన్ని బ్యాంకు అధికారులకు అందజేసి దేవస్థానం ఖాతాలో జమ చేశారు. దేవస్థానం అనుబంధ ఆలయమైన దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల దేవస్థానంలో బుధవారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

